News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :26 | ఖమ్మం | మంగళవారం,మార్చి 12, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

- తెలంగాణ వ్యాప్తంగా రూ.22,500 కోట్లతో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం.
- పేదల ఆత్మగౌరవ ప్రతీకలు ఇందిరమ్మ ఇళ్లు...
- డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఉన్న ఊళ్లో కేసీఆర్, పీఎం ఆవాస్ యోజన ఇళ్లు ఉన్న ఊళ్లో బీజేపీ ఓట్లు అడగాలి..
- ఇందిరమ్మ ఇళ్లు ఉన్న గ్రామాల్లో మేం ఓట్లు అడుగుతాం...
- ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి.

# ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), మార్చ్ 11,
తెలంగాణ వ్యాప్తంగా రూ.22,500 కోట్లతో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని, పేదలు ఆత్మగౌరవంతో బతకాలనే ఆలోచనతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రతి శాసనసభ నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి వారి ఆలయంలో పూజలు అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ గ్రౌండ్‌లో ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ భద్రాచలం లో భద్రాద్రి రాముని సాక్షిగా, ఆయన ఆశీర్వాదం తీసుకొని ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజల చిరకాల కోరిక, ప్రతి దళిత, గిరిజన, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాల ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇళ్లు అని ముఖ్య మంత్రి అభివర్ణించారు.

వివరాలు 2లో..



# యాదాద్రి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

**యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి దంపతులు**

- ఘనంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు
- సీఎం రేవంత్ రెడ్డి దంపతుల ప్రత్యేక పూజలు
- స్వామివారికి పట్టువస్త్రాలు, అమ్మవారికి ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సీఎం
- సీఎం హెూదాలో తొలిసారి యాదాద్రికి రేవంత్ రెడ్డి

వివరాలు 2లో..



# రంజాన్ 'రోజా' ఉపవాస దీక్షలు ప్రారంభం





సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్. ముస్లింలు చాంద్రమాన కేలండర్ను అనుసరిస్తారు. చాంద్రమానాన్ని అనుసరించే ఇస్లామీయ కేలండర్ తొమ్మిదవ నెల 'రంజాన్', దీనిని ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగా ఈ నెలను భావిస్తారు. దానికి ప్రధానమైన కారణం ' దివ్య ఖురాన్' గ్రంథం ఈ మాసంలో అవిర్భవించడమే! క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే ' రంజాన్ మాసం ' ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యమున్న రంజాన్ మాసం ప్రత్యేక ప్రార్థనలు, కఠిన 'రోజా' ఉపవాస దీక్షలు, దానధర్మాలు, ఆధ్యాత్మిక సందేశాలతో సాగుతుంది. మహ్మద్ ప్రవక్త లా ఇల్లాహ ఇల్లాల్ల అనే సూత్రం ప్రకారం మానవులను కష్టాల నుంచి కాపాడేందుకు ఈ మాసాన్ని సృష్టించినట్లు చరిత్ర చెబుతోంది.

వివరాలు 2లో..

# కాంగ్రెస్ లోకి బాజిరెడ్డి?

## నిజామాబాద్ బరిలోకి దిగే చాన్స్!

## ఒకటి రెండు రోజుల్లో హస్తం గూటికి

## ఇందూరులో మారిన ఈక్వేషన్స్?




సీకే న్యూస్ హైదరాబాద్ : నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే, ఆర్టీసీ మాజీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ కాంగ్రెస్ లో చేరబోతున్నట్టు తెలుస్తోంది. నిజామాబాద్ పార్లమెంటు స్థానం నుంచి ఆయనను బరిలోకి దించేందుకు కాంగ్రెస్ ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం. అక్కడి నుంచి బీజేపీ అభ్యర్థిగా ధర్మపురి అర్వింద్ బరిలోకి దిగనున్న విషయం తెలిసందే. ఈ మేరకు బీజేపీ టికెట్ కేటాయించింది. ఈ నేపథ్యంలో అదే మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నేత బీఆర్ఎస్ బాజిరెడ్డిని బరిలోకి దింపేందుకు రెడీ అవుతోంది. ఈ తరుణంలో ఊహించని పరిణామం చోటు చేసుకోబోతుందనే సమాచారం అందుతోంది.కాంగ్రెస్ నేతలు ఆయనతో సంప్రదింపులు జరుపుతున్నట్టు తెలుస్తోంది. అయితే ఈ స్థానం నుంచి పోటీ చేయాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆశలు పెట్టుకున్నారు. బాజిరెడ్డి గోవర్ధన్ చేరితే పరిస్థితి ఎలా ఉంటుంది..? కాంగ్రెస్ అధినాయకత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుదనేది హాట్ టాపిక్ గా మారింది.

వివరాలు 2లో..

# శత్రుభయంకర అగ్ని-5 క్షిపణి ప్రయోగం విజయవంతం...

## గర్విస్తున్నామన్న ప్రధాని మోదీ



- భారత రక్షణ రంగ చరిత్రలో అరుదైన ఘట్టం
- దేశీయంగా అభివృద్ధి చేసిన అగ్ని-5 ప్రయోగం విజయవంతం
- ఎంఐఆర్వీ టెక్నాలజీతో తిరుగులేని క్షిపణికి రూపకల్పన
- మొదటి ప్రయోగంలోనే గ్రాండ్ సక్సెస్

వివరాలు 2లో..

# అమల్లోకి సీఏఏ

**పౌరసత్వ సవరణ చట్టం-2019 (సీఏఏ) అమల్లోకి తీసుకువచ్చిన కేంద్రం... నోటిఫికేషన్ విడుదల**



- గతంలో వివాదాస్పదమైన పౌరసత్వ సవరణ చట్టం-2019
- 2019లో ప్రతిపక్షాల నిరసనల మధ్యే సీఏఏకి ఆమోదం
- నిబంధనలపై స్పష్టత లేకపోవడంపై అమలులో ఇన్నాళ్ల పాటు ఆలస్యం

వివరాలు 2లో..

# ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు





- మొదటి పేజి తరువాయి

పేదవాళ్లు గ్రామాల్లో ఆత్మ గౌరవంతో బతకాలి, పది మందిలో తలెత్తుకొని నిలబడాలంటే ప్రతి పేదవానికి ఇల్లు ఉండాలని ఆలోచించి నాటి కాంగ్రెస్ ప్రభుత్వం లక్షలాది ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రజా పాలన వచ్చిన తర్వాత భద్రాచలంలో ఆడబిడ్డల ఆశీర్వాదం తో ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని ఆయన తెలిపారు. ఇల్లాలి ముఖంలో సంతోషం ఉంటే ఆ ఇల్లు బాగున్నట్లేనని, ఇంటి పెత్తనం తమ చేతిలో ఉంటే దానిని చక్కదిద్దే బాధ్యత ఆడ బిడ్డ తీసుకుంటుందని ముఖ్యమంత్రి అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఆడ బిడ్డల పేరుపై మంజూరు చేస్తామని, ఇంటి పట్టా ఆడ బిడ్డల పేరుపై ఉంటుందని, అలా ఉన్నప్పుడే ఆ ఇంట్లో పిల్లలు చదువుకుంటారని, ఆ కుటుంబం సమాజంలో గౌరవంగా బతకగలదని తమ ప్రభుత్వం నమ్మిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లలోనే నేటికీ పేదలు ఉంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాడు రెండేళ్ల పిల్లవాడు ఇప్పుడు పాతికేళ్ల వాడు అయ్యాడని, ఆయనకు పెళ్లి అయి పిల్లలు అయ్యే పరిస్థితి వచ్చిందని, వారికి సొంత ఇల్లు, వారు ఆత్మగౌరవంతో బతకాలనే ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని సీఎం చెప్పారు.

వారు ఇళ్లు ఇచ్చిన గ్రామాల్లోనే కేసీఆర్, మోదీ ఓటు అడగాలి. 2014 ఎన్నికలకు ముందు డబ్బా ఇల్లు వద్దు... డబుల్ బెడ్‌రూం ఇల్లు ముద్దు.. కోడకు, కోడలు, పండగ రోజు బిడ్డ, అల్లుడు వస్తే ఎక్కడ ఉంటారు, గొర్రె, మేక పిల్లలు ఎక్కడ కట్టేస్తారంటూ ఇంటిపైన పేదలకు ఉండే కలలపైన కేసీఆర్ వ్యాపారం చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. సొంత ఇల్లు లేక, కిరాయి కట్టలేక గుడిసెలోనో, వేరే ఇళ్లలోనో ఉన్న పేదలు కేసీఆర్ ఏదో చేస్తారని ఆశించారని, ఒక్కసారి కాదు చెప్పిన కథే సర్పంచి, ఎమ్పీటీసీ, జడ్పీటీసీ, రెండు సార్లు ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల ముందు పదేళ్లలో పాటు చెప్పిందే చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ మోసాలకు, అబద్ధాలకు కాలం చెల్లిందని చెప్పి కేసీఆర్, బీఆర్ ఎస్‌ను బొందపెట్టి తెలంగాణ ప్రజలు ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే తాము ఇచ్చిన మాట నిలబెట్టు కోవడానికి భద్రాద్రి రామచంద్రుని ఆశీర్వాదంతో ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. పేదలు, అర్హులైన వారికే తాము ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, కోటీశ్వరులకు ఇవ్వమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఏ పథకం ప్రారంభించినా దానిని మొత్తం అమలుచేసే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని, హడావిడిగా ప్రారంభించి అటక మీద పెట్టే ప్రయత్నం చేయమని ఆయన స్పష్టం చేశారు. నాడు ఆకాశమే హద్దుగా ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఉన్న ఊళ్లలో కేసీఆర్ ఓట్లు వేయించుకోవచ్చని, ఇందిరమ్మ ఇళ్లు ఉన్న ఊళ్లలో తాము ఓట్లు వేయించుకుంటామని, ఇందుకు కేసీఆర్ సిద్ధమా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాటలకు హద్దే లేదని, ఆయన ఆయన మంచి మంచి డ్రెస్‌లు వేస్తూ, తియ్యతియ్యని మాటాలు చెబుతారని ముఖ్యమంత్రి విమర్శించారు. 2022 వరకు దేశంలోని పేదలందరికీ ఇళ్లు కట్టిస్తామని గత ఎన్నిలకు ముందు బీజేపీ మేనిఫెస్టోలో పెట్టారని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద వారు ఎక్కడి ఇళ్లు కట్టించారో బీజేపీ నాయకులు కిషన్‌రెడ్డి, లక్ష్మణ్, ఈటల రాజేందర్ చెప్పాలని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఇళ్లు ఉన్న చోట్ల బీజేపీనాయకులు ఓట్లు వేయించుకోవచ్చని, అక్కడ తాము ఓట్లు అడగమని, అసలు రాష్ట్రంలో బీజేపీ ఎన్ని ఇళ్లు ఇచ్చిందో చెప్పాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారని ముఖ్యమంత్రి తెలిపారు. కానీ పెట్టుబడి దక్కక లక్షలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, కనీస మద్దతు ధర కోసం ఢిల్లీ సరిహద్దుల్లో దీక్షలు చేస్తుంటే నరేంద్ర మోదీ ప్రభుత్వం తుపాకీ తూటాలు పేల్చి రైతులను బలి తీసుకుందని ముఖ్యమంత్రి ఆరోపించారు. స్విస్ బ్యాంకుల్లో నల్ల ధనం తెచ్చి పేదల ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తానని మోదీ చెప్పారని, రూ.15 లక్షలు కాదు కదా 15 పైసలైనా వేయలేదని ఆయన విమర్శించారు. 2014 ఎన్నికల ముందు సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోదీ చెప్పారని, అలా చేసినట్లయితే ఈ పదేళ్లలో పదేళ్లలో తెలంగాణకు కనీసం 60 నుంచి 70 లక్షల ఉద్యోగాలు వచ్చేవని ముఖ్యమంత్రి అన్నారు.

### 92 రోజుల్లోనే....

తమ ప్రభుత్వం వచ్చి 92 రోజులు అయిందని, ఈ కాలంలోనే ఎన్నో కార్యక్రమాలు అమలు చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, ఇప్పటికే సుమారు 24కోట్ల పైచిలుకు మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేశారని ముఖ్యమంత్రి తెలిపారు. పేదలకు మెరుగైన చికిత్సలు అందించేందుకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.పది లక్షలకు పెంచామని ముఖ్యమంత్రి అన్నారు. కట్టెల పొయ్యితో అనారోగ్యం బారిన పడుతున్న మహిళలను రక్షించేందుకు యూపీఏ ప్రభుత్వం రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇచ్చిందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రిగా కేసీఆర్ పదవులు చేపట్టాక రూ.400 సిలిండర్‌ను రూ.1200 చేశారని, రూ.55గా ఉన్న లీటర్ పెట్రోల్ ధరను రూ.110, రూ.50 ఉన్న లీటర్ డీజిల్ ధరను రూ.వంద చేశారని ముఖ్యమంత్రి విమర్శించారు. పెరిగిన సిలిండర్ ధర భరించలేక గ్యాస్ పొయ్యి పైన పడేసి మహిళలు కట్టెలపొయ్యి వైపు వెళుతుంటే అలా వెళ్లవద్దని భావించి రూ.500కే సిలెండర్ ఇస్తామని ఎన్నికల ముందు ప్రకటించామన్నారు. అధికారంలోకి రాగానే రూ.500కు సిలెండర్ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తాను భద్రాచలంలో, ఇల్లెందులో పాదయాత్ర చేస్తున్నప్పుడు, భట్టి విక్రమార్క ఇతర ప్రాంతాల్లో పాదయాత్ర చేస్తున్న సమయంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇస్తున్నారని, భూమి లేని తమ ఇళ్లకు ఉచిత కరెంటు ఇవ్వాలని, తాము కరెంటు బిల్లులు కట్టలేకపోతున్నామని పేదలు తెలపడంతో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ హామీ ఇచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు. అధికారంలోకి రాగానే దానిని అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. ఇప్పుడు టీవీ పెట్టుకున్నా, ఫ్యాన్ వేసుకున్నా బిల్లు రాదని, ఆడ బిడ్డలు రూపాయి రూపాయి కూడబెట్టి కరెంటు బిల్లులు కట్టనవసరం లేకుండా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు...



### యాదగిరిగుట్ట, భద్రాచలం ఆలయాల్లో ముఖ్యమంత్రి పూజలు...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు చేశారు. ముఖ్యమంత్రి దంపతులకు ఆలయంలో అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి భద్రాచలం వెళ్లారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు.

### భద్రాచలం రిటైనింగ్ వాల్‌కు రూ.500 కోట్లు...

కాంగ్రెస్‌కు, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు బలమైన అనుబంధం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సభలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఉన్నారని, ఒకనాడు ఈ జిల్లాలో కాంగ్రెస్‌కు, కమ్యూనిస్టులకు ఎంత వైరుధ్యం ఉన్నా,ఎన్నో రకాల ఇబ్బందులు వచ్చినా ఈరోజు కలిసి ఖమ్మం జిల్లాను అభివృద్ధి చేయాలని ఆలోచన చేస్తున్నామని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యకర్తలు ఎన్ని కేసులైనా తట్టుకున్నారని, ఎన్ని ఇబ్బందులు వచ్చినా తట్టుకొని నిలబడ్డారని ముఖ్యమంత్రి కొనియాడారు. 2014, 2018 తో పాటు మొన్నటి శాసనసభ ఎన్నికల్లోనూ బీఆర్ ఎస్‌కు ఒక్కో సీటు చొప్పునే

ఖమ్మం జిల్లా ప్రజలు ఇచ్చారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. మొదటి నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు కేసీఆర్‌ను నమ్మలేదని, కేసీఆర్ మాయ మాటలకు లొంగలేదని, అందుకే ఇందిరమ్మ ఇళ్లు వంటి మంచి కార్యక్రమాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచే మొదలుపెట్టామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేసిన అయిదు గ్రామాలను తిరిగి భద్రాచలంలో కలపాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే పొడెం వీరయ్య కోరారని, రాముల వారి ఆలయం అభివృద్ధిపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అడిగారని ముఖ్యమంత్రి తెలిపారు. గోదావరి ఉప్పొంగి ఏటా భద్రాచలం ఊళ్లోకి, ఇళ్లలోకి నీరు వస్తుండడంతో రిటైనింగ్ వాల్ కట్టాలని తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే నిర్ణయించి రూ.500 కోట్లు మంజూరు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజలు కష్టాలు తీర్చాల్సిన బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి తెలిపారు. సభ అనంతరం పినపాక, అశ్వారావుపేట, కొత్తగూడెం, భద్రాచలం, ఇల్లెందు నియోజకవర్గాలకు చెందిన మహిళలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేశారు.






# రంజాన్ 'రోజా' ఉపవాస దీక్షలు ప్రారంభం

- మొదటి పేజి తరువాయి

ఈ మాసంలో రోజుకు ఐదు పర్యాయాలు నమాజ్‌తో పాటు ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. పవిత్ర మాసంలో దానధర్మా లకు కూడా ప్రత్యేకమైన స్థానం ఉంది. ఈ నెలలో చనిపోతే నేరుగా స్వర్గానికి చేరుతారని, నరకపు ద్వారాలు మూసి ఉంటాయని ముస్లింల ప్రగాఢ నమ్మకం.

ఉపవాస దీక్షలు :- రంజాన్ మాసంలో సూర్యోదయం కంటే ముందు నుండి సూర్యాస్తమయం వరకు నీరు, ఆహారం, కనీసం ఉమ్మి కూడా మింగ కుండా కఠోర ఉపవాస దీక్ష చేపడతారు. వయస్సులో తారతమ్యం లేకుండా చిన్న, పెద్ద, ముసలి వారు సైతం భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలో ఉంటారు. ఉపవాస దీక్షలతో బలహీనతలు, వ్యసనాలను జయించవచ్చని ఇస్లాం మత గురువులు చెబుతారు. ఉపవాస దీక్షల వల్ల జీర్ణశక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని శాస్త్రం చెబుతుంది. ఉపవాస దీక్షలు (రోజా)సహారీతో ప్రారంభమై ఇఫ్తార్‌తో ముగుస్తుంది.

ఇఫ్తార్ విందులు :- ఖర్జూరపు పండు తిని దీక్ష విరమించే ముస్లింలు ఆ తర్వాత పలురకాలైన రుచికరమైన వంటకాలను భుజిస్తారు. కొన్ని ప్రత్యేక సందర్భాలలో ప్రయాణంలో ఉన్న



వారు ఉపవాసదీక్ష ఉప్పుతో కూడా విరమించే అనుమతిఉంది. ఈ వంటకాలతో పాటు సంప్రదాయ వంట హలీమ్‌ను తయారు చేసుకుని తింటారు. వీటికి సంబంధిన ప్రత్యేక హొటళ్ళు కూడా ఉంటాయి.

ప్రతి మాసంలోను శుక్రవారం రోజున ముస్లింలు నమాజ్ చేయడం ఆనవాయితీగా వస్తూనే ఉంది. ఇక రంజాన్ మాసంలో మత పెద్దలతో నమాజ్ చేయించడం ప్రశస్తమైనది. మసీద్ కు వెళ్ళలేనివారు తాము ఉన్న స్థలాన్ని శుభ్రం చేసుకొని ప్రార్థన చేసి భగవంతుడి కృపకు పాత్రులవుతారు. ముస్లింలు రంజాన్ ఆఖరు పది రోజులు ఇళ్ళు వదలి మసీదుల్లో ఉంటూ మహాప్రవక్త అల్లాహ్ గురించి ప్రార్థనలతో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించుకుంటారు. రంజాన్ పండుగను ఈదుర్ ఫితర్ అని అంటారు. నెల పొడుపు చంద్రుని దర్శించిన తరువాత రోజు ఉదయం పండుగను జరుపుకొంటారు. పండుగ ప్రార్థనలను ఈద్గాలోనే జరుపుతారు. నమాజ్ అనంతరం ముస్లింలు, ముస్లిమేతరులు ఒకరినొకరు స్నేహాభావం పెంపొందించుకొనుటకు 'అలయ్ బలయ్, ఆలింగనం చేసుకుని పండగ శుభాకాంక్షలను తెలుపుకొంటారు. పండుగ రోజు షీర్ ఖుర్మా అనబడే మధురమైన సేమియాను తప్పక వండుతారు, ఆత్మీయులకు తినిపిస్తారు. వీరి నెలరోజుల ఉపవాస దీక్ష పూర్తవుతుంది.

## సొంత నియోజకవర్గం పులివెందులలో పలు కార్యక్రమాలతో సీఎం జగన్ బిజీ

ఏపీ సీఎం జగన్ సొంత నియోజకవర్గం పులివెందుల పర్యటనకు వచ్చారు. కడప విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గం ద్వారా పులివెందుల చేరుకున్న ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత పులివెందులలో డాక్టర్ వైఎస్సార్ గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రిని, మెడికల్ కాలేజీని ప్రారంభించారు. ఆసుపత్రి ప్రాంగణంలో వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. డాక్టర్ వైఎస్సార్ వైద్య కళాశాలను 51 ఎకరాల్లో దాదాపు రూ.500 కోట్ల వ్యయంతో నిర్మించారు. ఈ ప్రభుత్వ వైద్య కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరం నుంచి బోధన ప్రారంభం కానుంది. వైఎస్సార్ ఆసుపత్రి, వైద్య కళాశాల వివరాలను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి కృష్ణబాబు సీఎం జగన్ కు వివరించారు.

అనంతరం సీఎం జగన్ పులివెందులలో అరటికాయల సమీకృత ప్యాకింగ్ హౌస్ ను ప్రారంభించారు. ఈ ప్యాకింగ్ హౌస్ ను రూ.20 కోట్ల వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించింది. సీఎం జగన్ తన పులివెందుల పర్యటనలో భాగంగా డాక్టర్ వైఎస్సార్ మినీ సెక్రటేరియట్ సముదాయాన్ని, వైఎస్సార్ స్మారక పార్క్ ను కూడా ప్రారంభించారు. ఈ పార్క్ నిర్మాణానికి రూ.39.13 కోట్లు ఖర్చు చేశారు. ఇక, బిర్లా గ్రూప్ నకు చెందిన ఆదిత్య బిర్లా గార్మెంట్స్ ఫ్యాక్టరీలో ఫేజ్-1 యూనిట్ కు ప్రారంభోత్సవం చేశారు.

## నల్గొండ లోక్ సభ నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నేతలతో కేసీఆర్ సమావేశం

నల్గొండ లోక్ సభ నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నేతలతో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమావేశమయ్యారు. ఎన్నికల కార్యాచరణ, పార్టీ లోక్ సభ అభ్యర్థి అంశంపై చర్చించారు. బంజారాహిల్స్‌లోని నందినగర్‌లో గల కేసీఆర్ నివాసంలో సమావేశం జరిగింది. ఈ భేటీకి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి, జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, రవీంద్ర నాయక్, గ్యాదరి కిశోర్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బొల్లం మల్లయ్య యాదవ్, చిరుమర్తి లింగయ్య, సీనియర్ నేత చెరుకు సుధాకర్ సహా పలువురు పాల్గొన్నారు.

## అమల్లోకి సీఏఏ

తీవ్ర వ్యతిరేకతలు ఉన్నప్పటికీ పౌరసత్వ సవరణ చట్టం-2019 (సీఏఏ)ను కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది. ఈ మేరకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నేడు సీఏఏ అమలుపై నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ చట్టం ప్రకారం... పొరుగుదేశాలైన బంగ్లాదేశ్, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ ల నుంచి ముస్లిమేతరులు వలస వస్తే, వారివద్ద సరైన పత్రాలు లేకపోయినా భారతదేశ పౌరసత్వం ఇచ్చేందుకు సీఏఏ ఉపయోగపడుతుంది. 2014 డిసెంబరు 31కి ముందు ఈ మూడు దేశాల నుంచి భారత్ లో ప్రవేశించిన హిందువులు, సిక్కులు, బౌద్ధులు, క్రైస్తవులు, పార్శీలు, జైనులు భారత పౌరసత్వం పొందేందుకు సీఏఏ ఉపకరిస్తుంది. 2019లో సీఏఏ చట్టం తీసుకువచ్చారు. పార్లమెంటులో దీనిపై విపక్షాలు తీవ్రస్థాయిలో నిరసనలు వ్యక్తం చేశాయి. ఉభయ సభల్లో బీజేపీకి ఉన్న బలం దృష్ట్యా సీఏఏకి పార్లమెంటు ఆమోదం లభించడంతో రాష్ట్రపతి కూడా రాజముద్ర వేశారు. అయితే సీఏఏ నిబంధనలు, మార్గదర్శకాలపై స్పష్టత లేకపోవడంతో దీని అమలు ఆలస్యం అయింది. సార్వత్రిక ఎన్నికలకు ముందే సీఏఏ అమలుపై నోటిఫికేషన్ విడుదల చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పిన మేరకు నేడు నోటిఫికేషన్ విడుదల చేశారు.

## శత్రుభయంకర అగ్ని-5 క్షిపణి ప్రయోగం విజయవంతం...

భారత్ రక్షణ రంగ చరిత్రలో అరుదైన ఘట్టం నమో దైంది. అగ్ని-5 క్షిపణి ప్రయోగం విజయవంతమైంది. ఈ క్షిపణిని పూర్తి దేశీయంగా అభివృద్ధి చేశారు. దీన్ని మొదటిసారిగా గాల్లోకి పంపగా, అంచనాలను అందుకుంటా డీఆర్డీవో శాస్త్రవేత్తలను ఆనందానికి గురిచేసింది. ఈ ప్రాజెక్టును మిషన్ దివ్యాస్త్రగా పేర్కొంటున్నారు. అగ్ని-5 క్షిపణిలో మల్టిపుల్ ఇండిపెండెంట్లీ టార్గెటబుల్ రీ ఎంట్రీ వెహికల్ (ఎంఐఆర్వీ) టెక్నాలజీ వినియోగించారు. ఎంఐఆర్వీ టెక్నాలజీతో రూపొందించిన క్షిపణిని ఒక్కసారి ప్రయోగించాక... అందులోని వార్ హెడ్ పలు శాఖలుగా విడిపోయి, అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాన్ని పూర్తిగా నాశనం చేస్తుంది. మొట్టమొదటి ప్రయోగం విజయవంతమైన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ డీఆర్డీవో సైంటిస్టులను అభినందించారు. డీఆర్డీవో శాస్త్రవేత్తలు చేపట్టిన మిషన్ దివ్యాస్త్ర పట్ల గర్విస్తున్నానని తెలిపారు. కేంద్రమంత్రి కిరణ్ రిజిజు కూడా అగ్ని-5 పరీక్షపై స్పందించారు. ఇక నుంచి భారత్ పై ఎవరైనా దాడి చేయాలనుకుంటే ఒకటికి పది సార్లు ఆలోచించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అగ్ని-5తో భారత రక్షణ సామర్థ్యం మరో ఎత్తుకు చేరిందని వివరించారు.

## యాదాద్రి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

యాదాద్రి, : యాదగిరిగుట్ట లక్ష్మీనృసింహుడి వార్షిక తిరు కల్యాణోత్సవ బ్రహ్మోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుటుంబ సమేతంగా హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరంతా హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో ముఖ్యమంత్రితో పాటు ఉదయమే వచ్చారు. మంత్రి కొండా సురేఖ రోడ్డు మార్గంలో యాదగిరిగుట్ట చేరుకున్నారు. ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి యాదగిరిగుట్టకు వచ్చిన రేవంత్‌రెడ్డికి అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. సీఎం, మంత్రులు బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు. గర్భాలయంలో సీఎం, ఆయన భార్య గీతారెడ్డి, మంత్రులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. సీఎం దంపతులు రాష్ట్ర ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు అందజేశారు. ప్రధానాలయంలో అర్చకులు, వేద పండితులు స్వామివారి ఆశీర్వచనాలు నిర్వహించగా, అధికారులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అద్దాల మండపంలో సీఎంకు స్వామివారి చిత్రపటం జ్ఞాపికను అందజేశారు. ప్రధానాలయ విమాన గోపురం స్వర్ణతాపడం పనులపై త్వరలో సమీక్ష నిర్వహిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. స్వర్ణ తాపడానికి 65 కిలోల బంగారం అవసరమని, ప్రస్తుతం 10 కిలోల బంగారం, 20 కిలోలకు సరిపడా నగదు ఉందని ఈవో రామకృష్ణారావు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. త్వరలో సమీక్ష నిర్వహిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి సమాధానమిచ్చారు. సీఎం కార్యక్రమానికి వచ్చిన స్థానిక కాంగ్రెస్ నేతలను అనుమతించకపోవడంతో పోలీసులతో వాగ్వాదానికి దిగారు. సీఎం యాదాద్రి టూర్ గంటన్నరలో ముగిసింది.

### భద్రాద్రి ఆలయంలో ప్రత్యేక పూజలు

సీఎం హోదాలో రేవంత్ సోమవారం తొలిసారి భద్రాచలం పుణ్యక్షేత్రాన్ని సందర్శించారు. యాదగిరిగుట్టలో దర్శనం అనంతరం రేవంత్‌బీ భట్టి, పలువురు మంత్రులు హెలికాప్టర్‌లో నేరుగా భద్రాచలం వచ్చారు. మంత్రులు తుమ్మల, పొంగులేటి, అధికారులు, ఎమ్మెల్యేలు సీఎంకు స్వాగతం పలికారు. సీఎం, మంత్రులు నేరుగా సీతారామచంద్రస్వామి ఆలయానికి చేరుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. అర్చకులతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఆ తర్వాత రేవంత్ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సభకు వెళ్లిపోయారు.

## ఉపాధి హామీ పనులను సందర్శించిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు.....

● వ్యవసాయ కార్మిక సంఘం కుటుంబానికి 12000 రూపాయలు ఇవ్వాలి...జూకంటి పాల్



**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 11:**ఆలేరు మండలంలోని గుండ్ల గూడెం గ్రామంలో ఉపాధి హామీ పనుల దగ్గర సందర్శించి వ్యవసాయ కార్మిక సంఘం కుటుంబానికి 12000 ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ డిమాండ్ చేశారు..ఆ గ్రామంలో ప్రజాసంఘాల సభ్యత్వానికి సోమవారం రోజు ఆయన ప్రారంభించి మాట్లాడుతూ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీని మేరకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు.కరువుతో పంటలు నష్టపోతున్న ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రైతన్న పంట నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.వైఎస్ఆర్ పై ఆధారపడ్డ వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పనులు 100 రోజుల నుంచి 200 రోజుల వరకు కల్పించాలన ఈ విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం చట్టాన్ని సవరించి కార్మికులకు వేతనాలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ మిట్ట శంకరయ్య,వీర సారపు చంద్రయ్య,సోమిరెడ్డి,దూసరి మల్లమ్మ,ఎదునూరు సోములు,గుగులోతు రేణుక,ఫీల్డ్ అసిస్టెంట్ రేణుక తదితరులు పాల్గొన్నారు...

## బొబ్బేటి అరుణ పార్థివ దేహానికి నివాళులర్పించిన "గాదెల సుధారాణి"

● కొల్లాపూర్ మండల మాజీ ఎంపీపీ మరియు చారిటబుల్ ట్రస్ట్ అధినేత్రి గాదెల సుధారాణి రత్న ప్రభాకర్ రెడ్డి



**సీ కే న్యూస్ ప్రతినిధి,కొల్లాపూర్:** కొల్లాపూర్ మండలం మాచి నేనిపల్లి గ్రామానికి చెందిన బొబ్బేటి అరుణ సోమవారం అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు విషయం తెలుసుకున్న గాదెల సుధారాణి రత్న ప్రభాకర్ రెడ్డి వారి ఇంటికి వెళ్ళి మల్లారెడ్డి భార్య బొబ్బేటి అరుణ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి దైర్యం చెప్పారు ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడ్ని ప్రార్థిస్తూ వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు

## పవిత్ర రంజాన్ మాసం శుభాకాంక్షలు చందాయి పేట ముస్లిం సోదరులకు



**సి కే న్యూస్ చేగుంట ప్రతినిధి కొండి శ్రీనివాస్ మార్చ్ 11:**పవిత్ర రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపిన తాజామాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు తాజామాజీ సర్పంచ్, బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదర సోదరీమణులంతా నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలతో నిష్టగా అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని అన్నారు. అల్లా రక్షణ, కరుణ పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తు ప్రతి ఒక్కరూ ఉన్నదానిలో ఎంతోకొంత దానధర్మాలు చేస్తారని అన్నారు. సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకోవడం ఎంత సంతోషంగా ఉంటుంది అని అన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియ చేసిన యూత్ కాంగ్రెస్ నాయకుడు లోడి రాజు గౌడ్



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూరు మండల పరిధిలోని పల్లెర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు లోడి రాజు గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరియు మంత్రుల చేతులమీదుగా ఇందిరమ్మ ఇళ్ల స్కీంను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వానికి దన్యవాదులు తెలుపుతూ ఈ పథకం ద్వారా ఇల్లు లేని పేద మధ్య తరగతి వారికి మేలు జరుగుతుంది. ఇప్పటికే ఫ్రీ బస్,ఉచిత కరెంట్,500లకే గ్యాస్,10 లక్షల ఆరోగ్య భీమా,పథకాలతో ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారు రానున్న రోజుల్లో ప్రజలు సంతోషంగా ఉండే విదంగా మరిన్ని పథకాలతో ముందడుగు వేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని సూచించారులి

# ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గా చిర బోయిన రాజయ్య,బేజాడి కుమార్.







● ఆలేరు లో జరిగిన జనరల్ బాడీ సమావేశం లో ఎన్నిక ..
● అఖిల భారత రైతు.కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్)

**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 11:**యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా చిర బోయిన రాజయ్య, ప్రధాన కార్యదర్శి గా బేజాడి కుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మార్చ్ 11 నాడు,ఆలేరు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా జనరల్ బాడీ సమావేశం ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా నాయకులు పిన్నపురెడ్డి రాఘవ రెడ్డి అధ్యక్షతన జరిగింది. జిల్లా ఉపాధ్యక్షులుగా బర్మ బాబు,సహాయ కార్యదర్శి గా,పిన్నపురెడ్డి రాఘవ రెడ్డి ,కోశాధికారి గా తమ్మడి అంజయ్య,కార్యవర్గ సభ్యులు గా చిర బోయిన కొమురయ్య, కర్రె స్వామి,పుప్పాల సిద్దులు, కాకల్ల కనకయ్య, గుదె అచ్చయ్య, కొమ్మిడి గోపాల్ రెడ్డి, కడకంచి బీరయ్య, వంగాల నరసింహారెడ్డి, బడికే ఉపేందర్ ఒకరు కో ఆప్షన్ గా మొత్తం 15 మందితో నూతన జిల్లా కార్యవర్గం ను ఎన్నుకోవడం జరిగింది.

**తీర్మానాలు**

ప్రస్తుత వరి ధాన్యానికి క్వింటాకు 3,500 ఇవ్వాలి.సాగునీరు అందక ఎండిపోయిన వరి పంటకు నష్టపరిహారం కింద ఎకరానికి 25 వేల రూపాయలు ఇవ్వాలి.వరి కోతలకు ముందే వ్యవసాయ మార్కెట్లలో,ఐకెపి ఇతర ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని రకాల వసతులు,సౌకర్యాలు,బార్ధానసిబ్బంది తదితర వాటన్నింటినీ ముందుగానే సమకూర్చుకోవాలి.మోడీ రైతు,కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మార్చి 14న ఢిల్లీలో జరుగు సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే ఎం) ఆధ్వర్యంలో మహా పంచాయత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా జిల్లా,డివిజన్,మండల కేంద్రాల్లో జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు చిరబోయిన రాజయ్య, ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ లు కోరారు.

# మాజీ ఐటి శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి.

● చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ

**సి కే న్యూస్ చేగుంట , మార్చ్ 11:**చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ మండల్ జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్ . బిఆర్ఎస్ పార్టీ మాజీ ఐటి శాఖ మంత్రి కి సూటి ప్రశ్న.నిన్న అనగా మార్చ్ 10 వ తేదీన నివు మట్లాడిన మాటలను బేషరతుగా వెనకి తీసుకోవాలి .లేకుంటే మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఏమి మాట్లాడవు కాళేశ్వరం నీళ్ళు సముద్రం పాలు అవుతున్నాయి చిత్తశుద్ధి ఉంటే రిపేరు చేసి పంటలకు నీళ్లు ఇవ్వాలి. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 10000 వేలు ఇవ్వలి అంటున మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు రైతుల పట్ల ఇప్పుడు సోయి వచ్చిందా కాలేశ్వరం నుంచి నీళ్ళు సముద్రం పాలు అవడానికి కారణం మీరే.కదా రైతులకు అన్యాయం జరిగింది అంటే అప్పటి మా బిఆర్ఎస్ పార్టీ చేసిన తప్పు కారణం కదా ఈరోజు రైతులు నష్టోతున్నారు అంటే మిరు కదా .కారణం మీరే అని తెలియదా సిరిసిల్ల ఎమ్మెల్యే . కాళేశ్వరనీ రిపేరు చేసి నిన్ను కుడా రిపేరు చేస్తాడు. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాలేశ్వరాని రిపేరు చేసి రైతులకు నీళ్ళు ఇచే విధంగానే చర్యలు తీసుకుంటడు అందుకే కదా మిరు చేసిన ఘనకార్యం చూడాలనే కదా రామన్న మీకు మి ఎమ్మెల్యే లకు అవకాశం ఇచము . ఇది ప్రజలు గమనిస్తున్నారు తప్పు ఎవరు చేసినరో ప్రజలకు తెలియదా కాంగ్రెస్ పార్టీ ఎక్కడ త్వరగా రిపేరు చేస్తారో అన్ని నీకు బయం వేసి ప్రజల సానుభూతి పొందలనుకుంటే నిబ్రమ అది నికు దమ్ము ఉంటే నేను ఒకటి అడుగుతున్న .నివు అధికారంలో ఐటి శాఖమంత్రిగా ఉన్నప్పుడు నీవే సీఎం లగ అన్ని హామీలు ఇచవుగ ముఖ్యంగా అకాల వర్షాలతో నష్టపోయిన రైతున్నలకు ఎకరానికి 10000 ఇస్తానని ఇచ్చావా నీవే కదా చెప్పావు 10000 అని ఆమాట ఎటు మరిచావు ఇచ్చిన మాటతపే పార్టీ బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ గుర్తు పెట్టుకో హామీలన్నీ అమలు అవుతున్నాయి కదా తెలియడం లేదా సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు.



ఇట్లు
కొండి శ్రీనివాస్
చేగుంట మండల్
కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ.

## కార్మికుల వేతనాలు చెల్లించాలని . యం యల్ ఎ గారికి మేమోరాడం



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఈరోజు ఆత్మకూరు మండల గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు గత ఆరు నెలల నుంచి జీతాలు వేతనాలు రాలేదని మన మన ప్రభుత్వ వీపు ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య గారికి ఆత్మకూరు మండల ఉద్యోగ కార్మికులు వేతనాలు వెంటనే చెల్లించాలని మెమోరండము ఇవ్వటం జరిగినది ఇందులో పాల్గొన్నవారు రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్ గారు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైల గణపతి రెడ్డి గారు జిల్లా నాయకులు స్వామి గారు మండల నాయకులు కూరల కిష్టయ్య గారు కలవల లక్ష్మయ్య ఎం పద్మ ఎం యాదయ్య మల్లయ్య కవిత తదితరులు పాల్గొన్నారు

## ఫయాజ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి

● కొల్లాపూర్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భీరం హర్ష వర్ధన్ రెడ్డి



**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:**కొల్లాపూర్ పట్టణంలోని 11 వ వార్డుకు చెందిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఫయాజ్ తండ్రి ఎండి కుద్బుద్దీన్ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యం తో మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్దన్ రెడ్డి సోమవారం వారి ఇంటికి వెళ్ళి కుద్బుద్దీన్ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని మనస్పూర్తిగా కొరుకోని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్దన్ రెడ్డి తో పాటు కొల్లాపూర్ కల్వకోల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అరుణ రెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించిన కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే



కొల్లాపూర్ బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

**సీ కే న్యూస్ ప్రతినిధి,కొల్లాపూర్:**బొబ్బిటి అరుణ రెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించిన కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాచినేనిపల్లి గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ బొబ్బిటి మల్లారెడ్డి సతిమణీ (భార్య) బొబ్బిటి అరుణమ్మ సోమవారం ఉదయం అనారోగ్యంతో మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి వారి మాతృమూర్తి బీరం బిచ్చమ్మ బొబ్బిటి అరుణమ్మ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం బొబ్బిటి మల్లారెడ్డి కి మనోధైర్యాన్ని కల్పించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తో పాటు మాచినేనిపల్లి అంకిరావుపల్లి బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ కూలీలకు కూలి డబ్బులు వెంటనే చెల్లించాలి .

● కనీస సౌకర్యాలు కల్పించాలి .
● తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదినారాయణ డిమాండ్.

**సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** మండు ఎండల్లో గత రెండు నెలలుగా పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలకు కూలి డబ్బులు రాక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కూలీలకు కూలి డబ్బులు చెల్లించాలని పని ప్రదేశాల్లో కనీ సౌకర్యాలు కల్పించాలని వేసవి అలా వెన్స్ ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు.

సత్తుపల్లి మండలం కాకర్లపల్లి లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని కూలీలు నెలల తరబడి పనులు చేసిన కూలి డబ్బులు అందడం లేదని కూలీలకు బడ్జెట్లో నిధులు తగ్గించి మోడీ కూలీల మోసం చేశారని రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని ఉపాధి కూలీల సమస్యల పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

విపరీతంగా పెరిగి కూలీలు ఇబ్బంది పడుతుంటే చెల్లించాలని డబ్బులు కూడా చెల్లించకుండా కూలీలను ఇబ్బంది పెడుతున్నారని ఆయన విమర్శించారు పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు మంచినీళ్లు టెంటు ఓ ఆర్ ఎస్ ఫస్ట్ ఎయిడ్ సౌకర్యం కల్పించాలని కనీసం మంచినీళ్లు కూడా లేక ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం జోక్యం చేసుకొని కూలీల సమస్యల పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు .



సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు రామలక్ష్మి వెంకటేశ్వర ప్రసాద్ నేలమ్మ సత్యవాణి రాణి హరి వెంకట్ సత్యవతి పార్వతి వెంకటలక్ష్మి రాములు వెంకన్న కృష్ణ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించండి.

- స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి.
- పెండింగ్ డైట్ బిల్లులు విడుదల చేయాలి.
- రాష్ట్ర ముఖ్యమంత్రి కి రేవంత్ రెడ్డికి ఎస్ఎఫ్ఐ వినతిపత్రం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 11,**భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి భద్రాచలం పర్యటన సందర్భంగా స్థానిక వ్యవసాయ మార్కెట్ లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రతినిధులు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బయ్యా అభిమన్యు, బి వీరభద్రం, జిల్లా సహాయ కార్యదర్శులు మందా నాగకృష్ణ,జె భవ్య, జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్ ముఖ్యమంత్రిని కలిసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందనీ, ప్రభుత్వ విద్యారంగం తీవ్రమైన సంక్షోభంలోకి నెట్టి వేయబడిందనీ, కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఆయా సమస్యల పరిష్కారం కోసం తగు కృషి చేయాలని కోరారు. పెండింగ్ లో ఉన్న 7200 కోట్ల రూపాయల స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలనీ,
సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థులకు మెస్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచాలనీ, యూనివర్సిటీలు మరియు అనుబంధ కళాశాలల్లో మెస్ ఛార్జీలు పూర్తిగా ప్రభుత్వమే భరించాలనీ, పెండింగ్ లో ఉన్న 9 నెలల కాలం డైట్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలనీ, ఇది ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో రెగ్యులర్ మెనూ ప్రకారం భోజనం అందించడానికి ప్రధాన ఆటంకంగా మారిందనీ, జిల్లాలో జెఎన్ టీయూ తరహా టెక్నికల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలనీ, జిల్లాలోని కాకతీయ యూనివర్సిటీ అనుబంధ ఇంజనీరింగ్ కళాశాలను టెక్నికల్ యూనివర్సిటీగా మార్చాలనీ కోరారు. అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న గురుకులాలు మరియు ఇతర సంక్షేమ వసతి గృహాలకు స్వంత భవనాలు నిర్మించాలనీ, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలి వేసిన డిఎస్సీ నోటిఫికేషన్ కు ఎటువంటి న్యాయపరమైన ఆటంకాలు రాకుండా చూడాలనీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సుజాత నగర్, జూలూరుపాడు మండల కేంద్రాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, చర్ల మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల, ములకలపల్లి, దమ్మపేట, కొత్తగూడెం పట్టణ కేంద్రాల్లో నూతన పోస్ట్ మెట్రిక్, ప్రీ మెట్రిక్ హాస్టళ్ళు ఏర్పాటు చేయాలనీ, ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు బడ్జెట్లో విద్యా రంగానికి అధిక నిధులు కేటాయించాలనీ, జిల్లా కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలనీ, రాష్ట్రంలో విద్యార్థి సంఘ ఎన్నికలు నిర్వహించాలనీ, ప్రభుత్వ విద్యాసంస్థల స్వయం ప్రతిపత్తిని కాపాడాలనీ, సింగరేణి మహిళా ఇంటర్, డిగ్రీ కళాశాలకు అనుబంధ సంక్షేమ వసతి గృహం ఏర్పాటు చేయాలనీ, ఉమ్మడి జిల్లాకు కాకుండా ఏర్పడిన నూతన జిల్లాకు ఒక రెగ్యులర్ ఆర్సీఓ ను నియమించాలనీ, గురుకులాల్లో ఫుడ్ పాయిజన్స్, విద్యార్థుల ఆత్మహత్యలు నియంత్రణకు మరింత పర్యవేక్షణ పెరగాలనీ అన్నారు.

## మన్నె జీవన్‌రెడ్డి నామినేషన్ లో పాల్గొన్న మంత్రి జూపల్లి

- ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి , మంత్రి జూపల్లి
- రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురవస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**సీ కే న్యూస్ ప్రతినిధి,కొల్లాపూర్:** మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి సోమవారం నామినేషన్ దాఖలు చేశారు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురవస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళిక సఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి, ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, యెన్నెం శ్రీనివాస్ రెడ్డితో కలిసి రిటర్నింగ్ ఆఫీసులో కలెక్టర్ జి. రవి నాయక్ కు నామినేషన్ పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు మెఘారెడ్డి, రాజేష్ రెడ్డి, వంశీకృష్ణ, శంకర్, గద్వాల్ జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య, కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు వంశీచంద్ రెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కోత్వాల్, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## అంతన్నారు ఇంతన్నారు గుండుసున్న పెట్టారు.

- సీఎం భద్రాద్రి పర్యటనపై బి ఆర్ ఎస్ నాయకులు రమేష్ గౌడ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్),మార్చ్ 11,**భద్రాచలం శ్రీ సీత రాములు వారిని దర్శించుకుని సీఎం రేవంత్ రెడ్డి పెద్దఎత్తున భద్రాద్రి అభివృద్ధికి నిధులు ఇస్తుంటారను కుంటే ఒక్క పైసా కేటాయించకుండా వెళ్లిపోయారని బి ఆర్ ఎస్ నాయకులు తాళ్లపల్లి రమేష్ గౌడ్ విమర్శించారు . రామాలయం అభివృద్ధికి నిధులు కేటాయిస్తారు అని అంత భావించారని అయితే నిధులు కేటాయించక పోవడం బాధాకరం అని విమర్శించారు. అభివృద్ధికి నిధులు కేటాయించక పోగా కెసిఆర్ ని విమర్శించడానికి వచ్చినట్లు ఉందన్నారు. సీఎం విమర్శలను ఖండిస్తున్నట్లు తెలిపారు . భద్రాద్రి అభివృద్ధికి నిధులు కేటాయించి సీఎం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి అని కోరారు. మాటల్లో తప్ప చేతల్లో ఏమి చెయ్యలేరని మరోసారి రుజువైందని సీఎం గారి తీరుని తీవ్రం గా విమర్శించారు. అంతన్నారు ఇంతన్నారు తీరా చూస్తే గుండు సున్నా పెట్టారని విమర్శించారు. భద్రాద్రి అభివృద్ధి పై ఒక్క మాట మాట్లాడకపోవడం బాధాకరం అని అన్నారు .

## తెలంగాణ ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

- దాతల సహకారం మరువలేనిది
- కొడారి వెంకటేష్. సామాజిక కార్యకర్త






**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 11:** తెలంగాణ ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ సహకారంతో భువనగిరి బస్ స్టేషన్ లో సోమవారం మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ మాట్లాడుతూ దాతల సహాయ, సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ సహకారంతో భువనగిరి బస్ స్టేషన్ లో ప్లాట్ ఫామ్ లో నేమ్ బోర్డులను గతంలో అందించారని , అలాగే గత మూడు రోజులుగా బస్ స్టేషన్ లో రోజుకు సుమారు 300 ప్యాకెట్ల మజ్జిగ అందించారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వంగపల్లి శ్రీనివాస్ మరియు మూట కొండూరు మాజీ సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్టీసీ బస్ స్టేషన్ మేనేజర్ రత్నయ్య,కంట్రోలర్ సుధాకర్ రెడ్డి, వంగపల్లి యువసేన నాయకులు శ్రీధర్, బస్ స్టేషన్ వ్యాపారస్తులు నువ్వుల రాజు, జంగయ్య , ఆర్టీసీ సిబ్బంది మురళి, లెక్చరర్ పరిపూర్ణ, విద్యార్థులు, ఆర్టీసీ కార్మికులు , ప్రయాణికులు పాల్గొన్నారు

## పాసుబుక్ తప్పిపోయింది దయచేసి దొరికినచో ఫోన్ చేయగలరు.

- గోగు రమేష్ ఆరూరు గ్రామం.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 11.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామానికి చెందిన గోగు రమేష్. తండ్రి పేరు బిక్షపతి వలిగొండకు పాసుబుక్కు జిరాక్స్ అవసరం ఉన్నందున పని మీద బైక్ పై వలిగొండకు వచ్చే క్రమంలో భూమి పాసుబుక్కు తప్పిపోయినది. ఎవరికన్నా దొరికినచో వెంటనే ఈ నెంబర్కు 9391461500 కు ఫోన్ చేయగలరని పత్రిక ప్రకటన ద్వారా గోగు రమేష్ కోరినారు .

## సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 11,**కొత్తగూడెం ఏరియాలోని సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఆర్.సి.ఓ.ఏ క్లబ్, రుద్రంపూర్ నందు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు మరియు కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవా అధ్యక్షురాలు జి మధురవాణి షాలేం రాజు హాజరయ్యారు . విశిష్ట అతిథులుగా జి భానుమతి ప్రిన్సిపుల్ సీనియర్ సివిల్ జడ్జి అండ్ సెక్రటరీ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ భద్రాద్రి కొత్తగూడెం మరియు డాక్టర్ రేపాక సాత్విక ఎమ్. ఎస్ అబ్స్టెట్రిక్స్ గైనకాలజీ మాతా శిశు హాస్పిటల్ కొత్తగూడెం హాజరయ్యారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయిలకు చేరాలని, ప్రతి ఒక్క మహిళ ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని, కష్టపడి చదివి ఉన్నత స్థాయిలను చేరుకోవాలని అన్నారు. ఉద్యోగాలలో పురుషులకు సమానంగా మహిళలు పోటీ పడుతున్నారని అన్నారు. ఇప్పటికే మహిళలను చైతన్యం వచ్చిందని, మునుముందు కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. అలాగే ఎక్కడైతే మహిళలు గౌరవింప బడతారో అక్కడే సుఖసంతోషాలు వర్ధిల్లుతాయని అన్నారు. ఈ సంవత్సరం కు అంతర్జాతీయ మహిళా దినోత్సవ థీమ్ “మహిళల్లో పెట్టుబడి పెట్టండి.. పురోగతిని వేగవంతం చేయండి” గా ఇవ్వడం జరిగిందని దీని యొక్క ఉద్దేశం మహిళలు సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ విజయాలను గుర్తించడం పై దృష్టి సారించి లింగ సమానత్వం, మహిళల హక్కుల కోసం గొప్ప ప్రాముఖ్యతలను కలిగి ఉండాలని, అన్ని రంగాలలో వారి హక్కులను గురించి అవగాహన పెంచుకోవాలని, అలాగే ఆర్థిక అసమర్థతను ఎదుర్కొనడమే లక్ష్యంగా ఉండాలని అన్నారు. మహిళ తన యొక్క జీవితాన్ని కూతురుగా, భార్యగా తల్లిగా మరియు మంచి బంధువుగా సమాజంలో తన ధర్మాన్ని నెరవేర్చి కుటుంబా నికి నిర్విరామంగా కృషి చేస్తుందని ఈ సందర్భంగా మహిళలకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ మహిళలుగా జి. భానుమతి, ప్రిన్సిపుల్ సీనియర్ సివిల్ జడ్జి అండ్ సెక్రటరీ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ, భద్రాద్రి కొత్తగూడెం మరియు డాక్టర్ రేపాక. సాత్విక, ఎమ్. ఎస్ అబ్స్టెట్రిక్స్ గైనకాలజీ మాతా శిశు హాస్పిటల్, కొత్తగూడెం మరియు గౌతంపుర్ వాసి రత్నమ్మ ను సన్మానించారు.
అనంతరం సింగరేణి సేవా సమితి కొత్తగూడెం ఏరియా వారిచే సాంస్కృతిక కార్యక్రమాలతో ఈ కార్యక్రమానికి విచ్చేసిన వీక్షకులను అలరించారు . ఆ తదుపరి అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అలాగే సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న వారికి ప్రోత్సాహ బహుమతులను అందించారు.
ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎంతో పాటు కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవా అధ్యక్షురాలు జి.మధురవాణి షాలేం రాజు, ఎస్ ఓ టు జి ఎం జీవీ కోటిరెడ్డి, పర్సనల్ మేనేజర్ బి శివ కేశవరావు, డిజిఎం (ఇఈడి) ఎన్. యోహాన్, డివైపిఎం ఎం. శ్రావణ్ కుమార్, సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ సిహెచ్ సాగర్, సేవా సెక్రటరీలు అనిత, భూలక్ష్మి, ఆదిలక్ష్మి, మాధవి మరియు ఎంపీటీసీ సభ్యులు ఆర్తి మక్కాడ్, నాగమణి, ఫాతిమా రజాక్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## మహిళాభివృద్ధికి సింగరేణి కృషి.

**జనరల్ మేనేజర్ మార్కెటింగ్ జి.దేవేందర్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చి 08,**జనాభాలో సగమై ఉన్న మహిళలకు తగిన ప్రాధాన్యతనిస్తే దేశం మరింతగా అభివృద్ధి చెందుతుందని, సింగరేణి కాలరీస్ కంపెనీ మహిళల ఆర్థికాభివృద్ధికి, సాంఘిక అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతోందని జనరల్ మేనేజర్ మార్కెటింగ్ జి.దేవేందర్ పేర్కొన్నారు.
హైదరాబాద్ సింగరేణి భవన్ లో సోమవారం మధ్యాహ్నం నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలో ఆయన ప్రసంగించారు. సింగరేణిలో మహిళల ఆర్థిక స్వావలంభన కోసం సింగరేణి సేవాసమితి ద్వారా గత 20 సంవత్సరాలుగా అనేక వృత్తి శిక్షణలను ఉచితంగా అందించామని, దాదాపు 15 వేల మంది ఈ శిక్షణ లు పొందారని, అనేకమంది స్వయం ఉపాధి బాట పట్టారన్నారు. పోలీసు రిక్రూట్మెంట్ లో కూడా మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చిన నేపథ్యంలో సింగరేణి ప్రాంతం నుంచి అనేకమంది పోలీసు ఉద్యోగాలు సాధించారని పేర్కొన్నారు. ప్రతి ఏడాది అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సింగరేణి వ్యాప్తంగా 12 ఏరియాలో ఘనంగా నిర్వహిస్తున్నామని వివరించారు. సింగరేణి నిర్వహించే ఉద్యోగ నియామక పోటీ పరీక్షల్లో కూడా మహిళలు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు సాధించారని వివరించారు.




అడిషనల్ జనరల్ మేనేజర్ ఎన్.వి.రాజశేఖర్ రావు మహిళా దినోత్సవ ప్రాధాన్యత గురించి, సింగరేణిలో మహిళల అభ్యున్నతికి తీసుకున్న చర్యలు గురించి వివరించారు . సింగరేణి ఉద్యోగి ప్రజాకవి జయరాజ్ ఈ సందర్భంగా మహిళా శక్తి పై పాటలతో ఉత్తేజ పూరితంగావివరించారు. షర్మిల మోజెస్, లక్ష్మీ ప్రియ సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర పై ప్రసంగించారు.
మహిళా దినోత్సవం పురస్కరించుకొని హైదరాబాద్ లో పనిచేస్తున్న మహిళలకు వివిధ క్రీడా, సాంస్కృతిక విభాగాలలో పోటీలు నిర్వహించగా సేవ నాయకురాలు స్వరూప దేవేందర్ ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు. అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఎన్.భాస్కర్ సారథ్యంలో ఈ కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించారు.

## మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల సమస్యలను పరిష్కరించాలి.

**న్యూడెమోక్రసీ- ఐ ఎఫ్ టి యు.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 11,**స్కూల్స్ లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథక కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారికి వేతనం పెంచాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ నాయకులు ముసలి సతీష్,ఐ ఎఫ్ టి యు నాయకులు నరేష్ లు అన్నారు.
సోమవారం మండలంలో మధ్యాహ్న భోజనాల పథక కార్మికుల సమస్యలపై వారిని కలిసి అనేక సమస్యల్ని సేకరించారు అనంతరం వారు మాట్లాడుతూ
మధ్యాహ్న భోజన పథకంలో అనేకమంది వేల కార్మికులు పనిచేస్తున్నారని వీరికి గత ప్రభుత్వంలో మూడు వేల రూపాయలు చెల్లిస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వలేదని ఇప్పటికైనా ఈ ప్రభుత్వం గుర్తించి వారికి 3000 రూపాయలు ఇవ్వాలని పెరిగిన ధరల కనుగుణంగా వారి వేదనం కూడా 6000 లకు పెంచాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ,భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు గా కోరుతున్నాం. కనీసం వారికి గ్యాస్ కూడా ఇవ్వడం లేదని అలాగే వారే కట్టాలని సేకరించుకొని వచ్చి వంట చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని దీనితో తీవ్ర అనారోగ్యాలకు గురయ్యే పరిస్థితి వచ్చిందని వారన్నారు వర్కర్లకి కనీసం పీఎఫ్ గానీ ఈఎస్ఐ గాని ఇన్సూరెన్స్ గాని ఎలాంటి బీమా పథకాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది కావున ప్రభుత్వం కార్మిక వర్గాన్ని దృష్టిలో పెట్టుకొని వీరికి కూడా అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాం. ఈ సర్వే కార్యక్రమంలో సరక్క నిలమ్మ సావిత్రి లేయమ్మ రాము తదితరులు పాల్గొన్నారు

# దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే

- కొల్లాపూర్ నియోజక వర్గ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి



**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** కొల్లాపూర్ మండలం ముక్కిడిగుండం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కొల్లాపూర్ మండల అధ్యక్షుడు ముచ్చర్ల రామచందర్ యాదవ్ మాతృమూర్తి ముచ్చర్ల బుడ్డమ్మ గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి సోమవారం ముచ్చర్ల బుడ్డమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనో ధైర్యాన్ని కల్పించారు గత కొద్ది రోజుల క్రితం అదే గ్రామానికి చెందిన పెద్దమారు ఇందిరమ్మ మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే హర్ష వర్ధన్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ముక్కిడి గుండం గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కల్వకోల్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి సంస్థ నోటిఫికేషన్ పై సమీక్ష.

- సింగరేణి ఛైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్,




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 11,** సోమవారం సింగరేణి ప్రధాన కార్యాలయ సి,ఎండి ఛాంబర్ నందు గత నెలలో సింగరేణి సంస్థ లో మొత్తం 321 పోస్టులను ప్రత్యక్ష నియామకాల పద్ధతిలో భర్తీ చేయుటకు మొదటి విడతగా 272 పోస్టుల భర్తీకి తేదీ : 22.02.2024 నాడు ఎంప్లొయ్మెంట్ నోటిఫికేషన్ నెంబర్ 01/2024 నోటిఫికేషన్ మరియు సింగరేణి బొగ్గు గనుల సంస్థలో ఆయా విభాగాలలో ఖాళీగా ఉన్న 173 పోస్టులను అంతర్గత అభ్యర్థుల తో భర్తీ చేయుటకు విడుదల చేసిన నోటిఫి కేషన్ లపై సింగరేణి డైరక్టర్ పా, ఆపరేషన్స్ ఎన్వికె శ్రీనివాస్, డైరక్టర్(ఈ,ఎం) డి.సత్యనారాయణ రావు, డైరక్టర్ (పి,పి) జి.వేంకటేశ్వర రెడ్డి, జిఎం (పర్సనల్) వెల్ఫేర్ %డ% ఆర్సి కే.బసవయ్య తో చర్చించారు. ఈ సంధర్భముగా సింగరేణి సంస్థ నందు ఇవ్వవలసిన 279 పోస్టులను ప్రత్యక్ష నియామకాల (ఎక్స్టర్నల్) ద్వారా మరియు 1073 పోస్టులను అంతర్గత పోస్టుల(ఇంటర్నల్) నోటిఫికేషన్ పై ఆయా విభాగాల వారీగా సంబంధిత అధికారులతో వివరముగా చర్చించి త్వరితగతిన నోటిఫికేషన్ విడుదల చేయవలసినది గా సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సమీక్షలో సింగరేణి ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ .ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ తో పాటు లపై సింగరేణి డైరక్టర్ పా, ఆపరేషన్స్ ఎన్వికె శ్రీనివాస్, డైరక్టర్(ఈ,ఎం) డి.సత్యనారాయణ రావు, డైరక్టర్(పి,పి) జి.వేంకటేశ్వర రెడ్డి, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ , ఆర్సి కే.బసవయ్య, జిఎం(పర్సనల్) ఐఆర్%డ%పిఎం బి.హనుమంత రావు, జిఎం(ఎంఎస్) టి. సురేశ్ బాబు, రిక్రూట్ మెంట్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.


# తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు .

యూత్ అధ్యక్షులు జక్కజంగారెడ్డి. కంచనపల్లి గ్రామం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 11.** వలిగొండ మండల పరిధిలోని కంచనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు జక్కజంగారెడ్డి మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రుల చేతులమీదుగా ఇందిరమ్మ ఇళ్ల స్కింను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వానికి దన్యవాదులు తెలుపుతూ ఈ పథకం ద్వారా ఇల్లు లేని పేద మధ్య తరగతి వారికి మేలు జరుగుతుందని .ఇప్పటికే ఫ్రీ బస్,ఉచిత కరెంట్,500లకే గ్యాస్,10 లక్షల ఆరోగ్య భీమా,పథకాలతో ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారు రానున్న రోజుల్లో ప్రజలు సంతోషంగా ఉండే విదంగా మరిన్ని పథకాలతో ముందడుగు వేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరినారు.

## భద్రాచలం ఏ.ఎస్.పి ని ఢీ కొట్టిన సీ ఎం కాన్వాయ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 11,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం సీఎం పర్యటనలో ఏ.ఎస్.పి నీ కాన్వాయ్ ఢీ కొట్టిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి, మంత్రుల రాకతో పంకజ్ పారితోశ్ బందోబస్తు విధుల్లో పాల్గొన్నారు. వ్యవసాయ మార్కెట్ కమాన్ వద్ద కాన్వాయ్కు రూట్ క్లియర్ చేసేందుకు పరిగెడుతుండగా ఓ కారు అనుకోకుండా ఏ.ఎస్.పిన ఢీ కొనగా ఆయన కింద పడిపోయారు. తదిపరి వివరాలు తెలియాల్సింది.

# ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు.

## ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి.

- తెలంగాణ వ్యాప్తంగా రూ.22,500 కోట్లతో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం.
- పేదల ఆత్మగౌరవ ప్రతీకలు ఇందిరమ్మ ఇళ్లు...
- డబుల్ బెడ్రూం ఇళ్లు ఉన్న ఊళ్లో కేసీఆర్, పీఎం ఆవాస్ యోజన ఇళ్లు ఉన్న ఊళ్లో బీజేపీ ఓట్లు అడగాలి..
- ఇందిరమ్మ ఇళ్లు ఉన్న గ్రామాల్లో మేం ఓట్లు అడుగుతాం...
- ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 11,**తెలంగాణ వ్యాప్తంగా రూ.22,500 కోట్లతో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని, పేదలు ఆత్మగౌరవంతో బతకాలనే ఆలోచనతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రతి శాసనసభ నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి వారి ఆలయంలో పూజలు అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ గ్రౌండ్లో ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ భద్రాచలం లో భద్రాద్రి రాముని సాక్షిగా, ఆయన ఆశీర్వాదం తీసుకొని ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజల చిరకాల కోరిక, ప్రతి దళిత, గిరిజన, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాల ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇళ్లు అని ముఖ్య మంత్రి అభివర్ణించారు. పేదవాళ్లు గ్రామాల్లో ఆత్మ గౌరవంతో బతకాలి, పది మందిలో తలెత్తుకొని నిలబడాలంటే ప్రతి పేదవానికి ఇల్లు ఉండాలని ఆలోచించి నాటి కాంగ్రెస్ ప్రభుత్వం లక్షలాది ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రజా పాలన వచ్చిన తర్వాత భద్రాచలంలో ఆడబిడ్డల ఆశీర్వాదం తో ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని ఆయన తెలిపారు. ఇల్లాలి ముఖంలో సంతోషం ఉంటే ఆ ఇల్లు బాగున్నట్లేనని, ఇంటి పెత్తనం తమ చేతిలో ఉంటే దానిని చక్కదిద్దే బాధ్యత ఆడ బిడ్డ తీసుకుంటుందని ముఖ్యమంత్రి అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఆడ బిడ్డల పేరుపై మంజూరు చేస్తామని, ఇంటి పట్టా ఆడ బిడ్డల పేరుపై ఉంటుందని, అలా ఉన్నప్పుడే ఆ ఇంట్లో పిల్లలు చదువుకుంటారని, ఆ కుటుంబం సమాజంలో గౌరవంగా బతకగలదని తమ ప్రభుత్వం నమ్మిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రాజశేఖర్రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లలోనే నేటికీ పేదలు ఉంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాడు రెండేళ్ల పిల్లవాడు ఇప్పుడు పాతికేళ్ల వాడు అయ్యాడని, ఆయనకు పెళ్లి అయి పిల్లలు అయ్యే పరిస్థితి వచ్చిందని, వారికి సొంత ఇల్లు, వారు ఆత్మగౌరవంతో బతకాలనే ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని సీఎం చెప్పారు.

వారు ఇళ్లు ఇచ్చిన గ్రామాల్లోనే కేసీఆర్, మోదీ ఓటు అడగాలి.

2014 ఎన్నికలకు ముందు డబ్బా ఇల్లు వద్దు... డబుల్ బెడ్రూం ఇల్లు ముద్దు.. కోడకు, కోడలు, పండగ రోజు బిడ్డ, అల్లుడు వస్తే ఎక్కడ ఉంటారు, గొర్రె, మేక పిల్లలు ఎక్కడ కట్టేస్తారంటూ ఇంటిపైన పేదలకు ఉండే కలలపైన కేసీఆర్ వ్యాపారం చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. సొంత ఇల్లు లేక, కిరాయి కట్టలేక గుడిసెలోనో, వేరే ఇళ్లలోనో ఉన్న పేదలు కేసీఆర్ ఏదో చేస్తారని ఆశించారని, ఒక్కసారి కాదు చెప్పిన కథే సర్పంచి, ఎమ్పీటీసీ, జడ్పీటీసీ, రెండు సార్లు ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల ముందు పదేళ్లలో పాటు చెప్పిందే చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ మోసాలకు, అబద్ధాలకు కాలం చెల్లిందని చెప్పి కేసీఆర్, బీఆర్ ఎస్ను బొందపెట్టి తెలంగాణ ప్రజలు ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే తాము ఇచ్చిన మాట నిలబెట్టు కోవడానికి భద్రాద్రి రామచంద్రుని ఆశీర్వాదంతో ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. పేదలు, అర్హులైన వారికే తాము ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, కోటీశ్వరులకు ఇవ్వమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఏ పథకం ప్రారంభించినా దానిని మొత్తం అమలుచేసే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని, హడావిడిగా ప్రారంభించి అటక మీద పెట్టే ప్రయత్నం చేయమని ఆయన స్పష్టం చేశారు. నాడు ఆకాశమే హద్దుగా ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఉన్న ఊళ్లలో కేసీఆర్ ఓట్లు వేయించుకోవచ్చని, ఇందిరమ్మ ఇళ్లు ఉన్న ఊళ్లలో తాము ఓట్లు వేయించుకుంటామని, ఇందుకు కేసీఆర్ సిద్ధమా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాటలకు హద్దే లేదని, ఆయన ఆయన మంచి మంచి డ్రెస్లు వేస్తూ, తియ్యతియ్యని మాటాలు చెబుతారని ముఖ్యమంత్రి విమర్శించారు. 2022 వరకు దేశంలోని పేదలందరికీ ఇళ్లు కట్టిస్తామని గత ఎన్నిలకు ముందు బీజేపీ మేనిఫెస్టోలో పెట్టారని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద వారు ఎక్కడి ఇళ్లు కట్టించారో బీజేపీ నాయకులు కిషన్రెడ్డి, లక్ష్మణ్, ఈటల రాజేందర్ చెప్పాలని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఇళ్లు ఉన్న చోట్ల బీజేపీనాయకులు ఓట్లు వేయించుకోవచ్చని, అక్కడ తాము ఓట్లు అడగమని, అసలు రాష్ట్రంలో బీజేపీ ఎన్ని ఇళ్లు ఇచ్చిందో చెప్పాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారని ముఖ్యమంత్రి తెలిపారు. కానీ పెట్టుబడి దక్కక లక్షలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, కనీస మద్దతు ధర కోసం ఢిల్లీ సరిహద్దుల్లో దీక్షలు చేస్తుంటే నరేంద్ర మోదీ ప్రభుత్వం తుపాకీ తూటాలు పేల్చి రైతులను బలి తీసుకుందని ముఖ్యమంత్రి ఆరోపించారు. స్విస్ బ్యాంకుల్లో నల్ల ధనం తెచ్చి పేదల ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తానని మోదీ చెప్పారని, రూ.15 లక్షలు కాదు కదా 15 పైసలైనా వేయలేదని ఆయన విమర్శించారు. 2014 ఎన్నికల ముందు సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోదీ చెప్పారని, అలా చేసినట్లయితే ఈ పదేళ్లలో పదేళ్లలో తెలంగాణకు కనీసం 60 నుంచి 70 లక్షల ఉద్యోగాలు వచ్చేవని ముఖ్యమంత్రి అన్నారు.

### 92 రోజుల్లోనే....

తమ ప్రభుత్వం వచ్చి 92 రోజులు అయిందని, ఈ కాలంలోనే ఎన్నో కార్యక్రమాలు అమలు చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, ఇప్పటికే సుమారు 24కోట్ల పైచిలుకు మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేశారని ముఖ్యమంత్రి తెలిపారు. పేదలకు మెరుగైన చికిత్సలు అందించేందుకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.పది లక్షలకు పెంచామని ముఖ్యమంత్రి అన్నారు. కట్టెల పొయ్యితో అనారోగ్యం బారిన పడుతున్న మహిళలను రక్షించేందుకు యూపీఏ ప్రభుత్వం రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇచ్చిందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రిగా కేసీఆర్ పదవులు చేపట్టాక రూ.400 సిలిండర్ను రూ.1200 చేశారని, రూ.55గా ఉన్న లీటర్ పెట్రోల్ ధరను రూ.110, రూ.50 ఉన్న లీటర్ డీజిల్ ధరను రూ.వంద చేశారని ముఖ్యమంత్రి విమర్శించారు. పెరిగిన సిలిండర్ ధర భరించలేక గ్యాస్ పొయ్యి పైన పడేసి మహిళలు కట్టెలపొయ్యి వైపు వెళుతుంటే అలా వెళ్లవద్దని భావించి రూ.500కే సిలెండర్ ఇస్తామని ఎన్నికల ముందు ప్రకటించామన్నారు. అధికారంలోకి రాగానే రూ.500కు సిలెండర్ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తాను భద్రాచలంలో, ఇల్లెందులో పాదయాత్ర చేస్తున్నప్పుడు, భట్టి విక్రమార్క ఇతర ప్రాంతాల్లో పాదయాత్ర చేస్తున్న సమయంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇస్తున్నారని, భూమి లేని తమ ఇళ్లకు ఉచిత కరెంటు ఇవ్వాలని, తాము కరెంటు బిల్లులు కట్టలేకపోతున్నామని పేదలు తెలపడంతో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ హామీ ఇచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు. అధికారంలోకి రాగానే దానిని అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. ఇప్పుడు టీవీ పెట్టుకున్నా, ఫ్యాన్ వేసుకున్నా బిల్లు రాదని, ఆడ బిడ్డలు రూపాయి రూపాయి కూడబెట్టి కరెంటు బిల్లులు కట్టనవసరం లేకుండా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు...

### భద్రాచలం రిటైనింగ్ వాల్కు రూ.500 కోట్లు...

కాంగ్రెస్కు, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు బలమైన అనుబంధం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సభలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఉన్నారని, ఒకనాడు ఈ జిల్లాలో కాంగ్రెస్కు, కమ్యూనిస్టులకు ఎంత వైరుధ్యం ఉన్నా,ఎన్నో రకాల ఇబ్బందులు వచ్చినా ఈరోజు కలిసి ఖమ్మం జిల్లాను అభివృద్ధి చేయాలని ఆలోచన చేస్తున్నామని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యకర్తలు ఎన్ని కేసులైనా తట్టుకున్నారని, ఎన్ని ఇబ్బందులు వచ్చినా తట్టుకొని నిలబడ్డారని ముఖ్యమంత్రి కొనియాడారు. 2014, 2018 తో పాటు మొన్నటి శాసనసభ ఎన్నికల్లోనూ బీఆర్ ఎస్కు ఒక్కో సీటు చొప్పునే

ఖమ్మం జిల్లా ప్రజలు ఇచ్చారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. మొదటి నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు కేసీఆర్ను నమ్మలేదని, కేసీఆర్ మాయ మాటలకు లొంగలేదని, అందుకే ఇందిరమ్మ ఇళ్లు వంటి మంచి కార్యక్రమాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచే మొదలుపెట్టామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో విలీనం చేసిన అయిదు గ్రామాలను తిరిగి భద్రాచలంలో కలపాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి, ఎమ్మెల్యే వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే పొడెం వీరయ్య కోరారని, రాముల వారి ఆలయం అభివృద్ధిపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అడిగారని ముఖ్యమంత్రి తెలిపారు. గోదావరి ఉప్పొంగి ఏటా భద్రాచలం ఊళ్లోకి, ఇళ్లలోకి నీరు వస్తుండడంతో రిటైనింగ్ వాల్ కట్టాలని తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే నిర్ణయించి రూ.500 కోట్లు మంజూరు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజలు కష్టాలు తీర్చాల్చిన బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి తెలిపారు. సభ అనంతరం పినపాక, అశ్వారావుపేట, కొత్తగూడెం, భద్రాచలం, ఇల్లెందు నియోజకవర్గాలకు చెందిన మహిళలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేశారు.


### యాదగిరిగుట్ట, భద్రాచలం ఆలయాల్లో ముఖ్యమంత్రి పూజలు...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు చేశారు. ముఖ్యమంత్రి దంపతులకు ఆలయంలో అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి భద్రాచలం వెళ్లారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు.

# భద్రాచలంలో సీఎం రేవంత్ రెడ్డి పూజలు

- మంత్రులతో కలిసి పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 11,**భద్రాచలం సీతారామ చంద్రుల స్వామివారిని సీఎం రేవంత్ రెడ్డి సోమవారం దర్శించుకున్నారు. సీఎం హెూదాలో తొలిసారిగా భద్రాద్రి వచ్చిన రేవంత్ రెడ్డికి ఆలయ సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారి గర్భగుడిలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రులతో కలసి పూజలు చేశారు. స్వామి వారికి సీఎం పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం పండుతులు వేద ఆశీర్వచనం స్వామి వారి ప్రసాదం అందజేశారు. దేవస్థానం ఈవో రమాదేవి స్వామి వారి చిత్రపటాలను అందజేశారు. సీఎం వెంట మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క కొండా సురేఖ, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, మాలోత్ రాందాస్, డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ తదితరులు ఉన్నారు.





# అమిత్ షా సభను విజయవంతం చేయాలి : ఉదయ్ కుమార్



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** ఆత్మకూరు (ఎం) : సికింద్రాబాద్లోని ఇంటీరియర్ గార్డెన్స్ లో జరిగే సోషల్ మీడియా వాలంటీర్ల సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న కేంద్ర హెూంశాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ అమిత్ షా గారి సమావేశాన్ని విజయవంతం చేయాలని సోషల్ మీడియా కో కన్వీనర్ గాడిపల్లి ఉదయ్ కుమార్ కోరారు. జిల్లాలోని అన్ని మండలాల కన్వీనర్లు కో కన్వీనర్లు సోషల్ మీడియా వారియర్స్ పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# అందరినీ గౌరవించే ఆచారం యాదగిరిగుట్టకు ఉంది..

ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 11:**తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయినా శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు హాజరవ్వడం శుభపరిణామం అని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయాన్ని దాదాపు గంటన్నర పాటు కలియ తిరుగుతూ దేవస్థానంలో భక్తులు ఎదుర్కొంటున్న పలు విషయాలను స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి సమస్యల పరిష్కారం కోసం అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలకు గత పాలకులు ప్రాధాన్యత ఇవ్వకపోవడాన్ని ఇక్కడి ప్రజలు అనేక సందర్భాలలో నిలదీసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు,యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తో పాటు మంత్రులు కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి తో పాటు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దేవాదాయశాఖ అధికారులు,ఇతర అధికారులు పాల్గొన్న సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,మంత్రి కొండ సురేఖను అవమానించినట్లు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయడం తగదని అన్నారు.అందరికీ సమానంగా గౌరవం అందించామని తెలిపారు.వారికి కేటాయించిన సీట్లు హెచ్చుతగ్గుగా ఉండడం లోపంగా చూయిస్తూ దుష్ప్రచారం చేస్తున్న నాయకులు,గమనించాలని సూచించారు,దేవస్థాన బ్రహ్మోత్సవాలకు సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరవ్వడం జీర్ణించుకోలేని కొందరు ఇలాంటి దుష్ప్రచారాలు చేయడం మానుకోవాలని హితువు పలికారు.అదేవిధంగా వారం రోజుల్లో రివ్యూ సమావేశం నిర్వహించుకొని యాదాద్రి ఆలయానికి రావాల్సిన నిధులు తీసుకొని వచ్చి ఆలయ అభివృద్ధి కి కృషిచేస్తామన్నారు.దీంతో పాటు గాలిగోపురానికి బంగారు తాపడం,అదేవిధంగా హోమం చేయాలని ముఖ్యమంత్రి గారికి తెలుపగ సానుకూలంగా స్పందించారాని తెలిపారు.యాదాద్రి ని యాదగిరిగుట్ట గా పాత సాంప్రదాయం ప్రకారం పేరు మారుస్తామన్నారు.బ్రహ్మోత్సవాల ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి, మంత్రులు,రావడం చాలా సంతోషకరమన్నారు.కొంతమంది పని కట్టుకొని ఈ ప్రభుత్వం ప్రజా పాలనలో అభివృద్ధి వైపు వెళుతుందని ఓర్వలేక పలు విషయాలను లోపాలుగా వెతికి పెద్దగా చేసి చూపిస్తున్నారని అన్నారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు కూడా కుర్చీ వేయడం జరిగిందని కాకపోతే ఉన్న కుర్చీలో ఆ కుర్చీ చిన్నగా ఉండటం మిగతా కుర్చీలు పెద్దగా ఉండటం వల్ల అలా కనిపించిందని,ముందు వచ్చిన మంత్రులు ముందుగా కూర్చోవడం చివరగా వచ్చిన మంత్రి ఆ కుర్చీలో కూర్చోవడం వల్ల అలా కనిపించందని బీర్ల ఐలయ్య గారి తెలిపారు. ప్రతి ఒక్కరిని గౌరవించే ఆచారం యాదగిరిగుట్ట ఉందని ఉన్న కుర్చీలో ఒకటి చిన్నగా ఒకటి పెద్దగా ఉండటం వల్లే ఇలా జరిగిందని తెలిపారు.

# కొండపి లో గెలుపే లక్ష్యం గా పని చేస్తా -రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు బత్తుల అశోక్ కుమార్ రెడ్డి



**సీకే న్యూస్ మార్చి11జిల్లా ప్రతినిధి పెంచలయ్య :**కొండపి నియోజకవర్గ%శీ%లో వైసీపీ జెండా ఎగర వేసే లక్ష్యం గా అందరం కలిసి కట్టుగా పని చేసి మంత్రి సురేష్ ను అత్యధిక మెజారిటీ తో గెలిపిస్తామని రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు బత్తుల అశోక్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం శివ రామిరెడ్డి హాస్పిటల్ ఆవరణలో పాత్రికేయులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి కొండపి నియోజకవర్గానికి మంచి అభ్యర్థి అయినా మంత్రి సురేష్ ను పంపించారని ఆయనకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేస్తానని ఈ సందర్భంగా తెలియ జేశారు.ఆదివారం జరిగిన సిద్ధం సభాకు నేను నా వర్గం వెళ్లలేదని ఒక పత్రిక లో వచ్చిన వార్త ను తీవ్రంగా ఖండించడం జరుగుతుందన్నారు. నా ఆరోగ్యం సరిగా లేక ఇంటి వద్దనె విశ్రాంతి తీసుకుంటున్న కారణంగా ఆదివారం జరిగిన సిద్ధం సభాకు వెళ్లలేక పోయానే తప్పా వేరే ఏ కారణం చేత హాజరు కాలేక పోలేదన్నారు.గత పది సంవత్సరాలు రాజకీయాలు వేరని ఈ మూడు నెలలు కాలంలో మంత్రి సురేష్ అన్నీ అసమ్మతి,గ్రూప్ లుకు స్వస్తి చెప్పారన్నారు.మంత్రి సురేష్ దృష్టి కి ఏ సమస్యను తీసుకోని వెళ్లిన వెంటనే పరిష్కారించి,అందరిని కలుపుకొని పోతున్నాడని ఆయన తోనే నా ప్రయాణం సాగిస్తానని గంట పదం గా చెప్పారు.పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమంలో కొద్దీ రోజులు తరువాత పాల్గొంటానని తెలిపారు.నా రాజకీయ జీవితాంతం వైసీపీ పార్టీ తోని కొనసాగుతానని తెలిపారు.

# భద్రాచలంలో ఇందిరమ్మ ఇండ్లు పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం.

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.
- హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 11,**భద్రాచలం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ గ్రౌండ్ లో ఇందిరమ్మ ఇండ్లు పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం. హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు.

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో పేదవాళ్లు రాసుకుని గుర్తుంచుకునేది ఈ రోజు. దశాబ్ద కాలంగా పేదలు ఎదురుచూస్తున్న సొంతింటి కలను సహకారం చేయడానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ప్రకటించిన గ్యారెంటీ అమల్లో భాగంగా భద్రాద్రి, శ్రీ సీతారామచంద్రుల స్వామి పాదాల సన్నిధిలో సోమవారం అధికారికంగా ఇందిరమ్మ ఇండ్ల గృహ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. గత ప్రభుత్వ హయాంలో ఇంటి పత్రాలు పొందని వారికి సైతం భద్రాద్రి రాముడు సాక్షిగా ఇంటి పత్రాలను అందజేస్తున్నాం. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురు చూస్తున్న పేద బడుగు బలహీన వర్గాలు ఇందిరమ్మ ఇండ్లను రాములవారి సన్నిధి నుంచి రాష్ట్ర ప్రజలు పొందడం శుభ దినం. గత పది సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అటకెక్కించింది. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్ల గురించి గత బిఆర్ఎస్ పాలకులు చాలా అపహస్యంగా మాట్లాడారు. అల్లుడు వస్తే ఎక్కడ పడుకుంటాడు.. బిడ్డ వస్తే ఎక్కడ ఉంటది.. బర్రెను ఎక్కడ కట్టాలి గొర్ల మేకలను ఎక్కడ పెట్టాలి అంటూ చాలా చులకనగా అపహస్యం చేస్తూ మాట్లాడిన కేసీఆర్ రెండు గదుల ఇల్లు ఇస్తానని ఇవ్వకుండా మోసం చేశారు.

ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రకటించిన గ్యారెంటీలు బిఆర్ఎస్ కోసమో.. బిఆర్ఎస్ మెప్పుకోసమో ప్రకటించినవి కావు. కొట్లాడి కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు, నిధులు, నియామకాలను పక్కదారి పట్టించిన గత బిఆర్ఎస్ పాలకులు కాంగ్రెస్ ఇచ్చిన రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి ఆరు గ్యారెంటీలను ఎన్నికల ముందు ప్రకటించాం. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఆరోగ్య శ్రీ పథకాన్ని ఐదు లక్షల నుంచి 10 లక్షల కు పెంచడం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు జీరో బిల్లు అమలు చేశాం అని అన్నారు . ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేస్తూ భద్రాద్రి రాముడు సన్నిధి సాక్షిగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సోమవారం ప్రారంభించారు. దళిత గిరిజనులకు ఇల్లు కట్టుకోవడానికి ఆరు లక్షల రూపాయలు, మిగతా వర్గాలకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వబోతున్నాం. బిఆర్ఎస్ మాదిరిగా హామీలు ఇచ్చి విస్మరించం. బడ్జెట్లో నిధులు కేటాయించిన తర్వాతే పథకాలను ప్రారంభిస్తున్నాం

రాష్ట్ర బడ్జెట్ పూర్తి స్థాయిలో పెట్టుకోకున్నప్పటికీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలుకు నిధులు కేటాయించాం. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఓటన్ అకౌంట్ బడ్జెట్లో 7740 కోట్ల రూపాయలు కేటాయించాం.

కాంగ్రెస్ ప్రకటించిన గ్యారెంటీల హామీల అమలుకు ఆశా, మాషీగా వ్యవహరించడం లేదు. నిధులు కేటాయించకుండా పథకాలు ప్రారంభించడం లేదు.

రెండు గదుల ఇల్లు ఇస్తానని ప్రజలను మోసం చేసిన చరిత్ర ఉన్న బిఆర్ఎస్ కాంగ్రెస్ పై విమర్శలు చేయడం విడ్డూరం. కాంగ్రెస్ ప్రకటించిన హామీలకు నిధులు కేటాయించి పథకాన్ని ప్రారంభించడమే ఇందిరమ్మ రాజ్యానికి బిఆర్ఎస్ కు ఉన్న తేడా. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రూపాయి, రూపాయి పోగు చేసి ప్రతి పైసా ఈ ప్రభుత్వం ప్రజల కోసమే ఖర్చు చేస్తుంది

యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకుని భద్రాచలం వచ్చి రాములవారి ఆశీర్వాదం తీసుకొని పేదల అభ్యున్నతి కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్న ఈ ప్రభుత్వం ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని లాంఛనంగా ప్రారంభించింది. భద్రాద్రి దేవాలయమైన పరిసర ప్రాంతాలైన గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాం లోనే అభివృద్ధి జరిగింది. భద్రాద్రి లో ఏర్పాటు అయిన విద్యా, వైద్య సంస్థలు ,ప్రజలకు అందుతున్న మంచినీళ్లు, గోదావరి పైన నిర్మించిన ఫ్లైఓవర్ బ్రిడ్జిలు పరిసర ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ హయాం లోనే జరిగింది. భద్రాద్రి పరిసర అభివృద్ధికి 1000 కోట్లు, రాముల వారి ఆలయ అభివృద్ధికి వంద కోట్ల రూపాయలు ఇస్తామని మాటలు చెప్పి పైసా ఇవ్వకుండా గారడి మాటలతో ప్రజలను మభ్యపెట్టిన గత ప్రభుత్వం. భద్రాద్రి టెంపుల్, భద్రాద్రి ఆలయ పరిసర ప్రాంతాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. యాక్షన్ ప్లాన్ ప్రకారంగా అభివృద్ధి చేస్తాము అని తెలిపారు...

# డబుల్ బెడ్రూం బొమ్మకే పరిమితం.



మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 11,**గత పదేళ్లలో ఎన్ని ఇళ్లు ఇచ్చారని, డబుల్ బెడ్రూం బొమ్మకే పరిమితమైందని మాజీ సీఎం కేసీఆర్ ను ఉద్దేశించి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వ్యాఖ్యనించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంతో తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరుతుందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటన సందర్భంగా భద్రాచలం, మణుగూరు ప్రాంతాల్లో జరిగిన సభల్లో పొంగులేటి మాట్లాడారు. రాష్ట్రాన్ని రూ.7లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టిన గత ప్రభుత్వం భద్రాద్రి రాముడికి రూ.100కోట్లు కూడా ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఐదో గ్యారంటీగా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున మంజూరు చేస్తామని తెలిపారు. దళిత, గిరిజనులకు రూ. 6లక్షల చొప్పున, మిగిలిన వారికి రూ. 5 లక్షల చొప్పున ఇంటి నిర్మాణానికి ఇస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2.90 లక్షల డబుల్ బెడ్రూం ఇళ్ల టెండర్లు పిలిచి 1.49 లక్షలు మాత్రమే నిర్మించి.. కేవలం 90వేలు మాత్రమే లబ్ధిదారులకు పంపిణీ చేసిందన్నారు. గత ప్రభుత్వంలాగా పింక్ కండువాలకే కాకుండా... గ్రామసభలు నిర్వహించి అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని వర్తింపజేస్తామని అన్నారు. ఈ సభల్లో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు ప్రసంగించారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ దీపాదాస్ మున్షీ, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ రోహిత్ చౌదరి, ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, జారె ఆదినారాయణ, మట్టా రాగమయి, రాంచందర్ నాయక్, తెల్లం వెంకట్రావ్, కూనంనేని సాంబశివరావు, రాందాస్ నాయక్, డీసీసీ అధ్యక్షులు పోదెం వీరయ్య, మాజీ సెంట్రల్ మినిస్టర్ పొరిక బలరాం నాయక్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రాయల నాగేశ్వరరావు, మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, బొర్రా రాజశేఖర్ , మువ్వా విజయ బాబు, తుళ్లూరి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా సభను విజయవంతం చేయాలి :.

- జిల్లా ఓబీసీ కార్యవర్గ సభ్యులు కందుల తానేష్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చ్ 11.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంగ%శీ% గ్రామానికి చెందిన బిజెపి పార్టీ జిల్లా ఓబీసీ కార్యవర్గ సభ్యులు కందుల తానేష్ గౌడ్ మాట్లాడుతూ. సికింద్రాబాద్లోని ఇంటీరియర్ గార్డెన్స్ లో జరిగే సోషల్ మీడియా వాలంటీర్ల సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న కేంద్ర హోంశాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ అమిత్ షా. సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరినారు.

# హెూరాహెూరీ గా సాగిన 2 రాష్ట్రాల కబడ్డీ పోటీలు







**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 11** మహాశివరాత్రి జాతర సందర్భంగా మేళ్ళచెరువు మండల కేంద్రంలో రెండు తెలుగు రాష్ట్రాల మెన్ అండ్ ఉమెన్ సీనియర్ కబడ్డీ పోటీలు పోశం నర్సిరెడ్డి ఐరా రియాల్టీ మరియు కబడ్డీ టోర్నమెంట్ కన్వీనర్ పోషం వీరారెడ్డి గార్ల ఆధ్వర్యంలో మూడు రోజుల నుండి కొనసాగుతున్న మహిళా కబడ్డీ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థి స్థానాలలో

మొదటి బహుమతి కృష్ణాజిల్లా 75,000 రు

రెండవ బహుమతి సూర్యపేట జిల్లా 50,000 రు

మూడో బహుమతి రంగారెడ్డి జిల్లా

నాలుగో బహుమతి వైజాగ్ 20,000 రు. వారు గెలుపొందారు .గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిదులుగా శ్రీమతి పోశం పద్మా వీరారెడ్డి, మై హోం సిమెంట్ ఇండస్ట్రీ యాజమాన్యం యూనిట్ హెడ్ శ్రీనివాసరావు, జి ఏం నాగేశ్వర రావు,కొట్టే పద్మా సైదేశ్వరావు ఎంపిపి మేళ్ళచెరువు , దేవాలయ కమిటీ చైర్మన్ శంభి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, ఎస్సై పరమేష్, కందుల సురేష్, బోగాల కొండారెడ్డి, నాగెళ్ళ శంభిరెడ్డి, కబడ్డీ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాంచందర్ గౌడ్, నామా నర్సింహ రావు, కబడ్డీ జాతీయ క్రీడా కారులు రవీందర్ రెడ్డి మరియు కబడ్డీ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు బోగాల శంకర్ రెడ్డి, కూన్ రెడ్డి గురవారెడ్డి, మంద రవి,కొర్లపాటి నరేంద్ర,నారాలశెట్టి నిరంజన్,భీమా అవినాష్, ఊట్ల సాయి, బారెడ్డి విజయ్ రెడ్డి, మేళ్ళచెరువు నాగరాజు ,దార శివ లింగ రాజు యాదవ్, గ్రామ పెద్దలు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు జరిగింది.

# పైల్ల రమణమ్మ కి ఘనంగా శ్రద్ధాంజ ఘటించిన గ్రామ పెద్దలు.



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 11.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో. పైల్ల రమణమ్మ మొదటి సంవత్సరం మాస్కం. వేద పండితుల మంత్రాలతో ఘనంగా నిర్వహించిన ఎన్నారై పైల్ల వెంకట్ రెడ్డి షామిని .మనుమలు. శ్రీఆన్ష్. ఆరూష్ . కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు అక్కలు వరలక్ష్మి. మాధవి. రాధాకృష్ణారెడ్డి. గురుపాల్ రెడ్డి. అల్లుండ్లు శ్రేజన్ రెడ్డి. వినీత్ రెడ్డి.అచ్యుత్ రెడ్డి. కుటుంబ సభ్యులు పాల్గొని . పైల్ల రమణమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పైల్ల రాజావర్ధన్ రెడ్డి. చెరుకు శివయ్య గౌడ్గా. డాక్టర్ భూపాల్ రెడ్డి. పైల్ల మోహన్ రెడ్డి. బొక్క బుచ్చిరెడ్డి పైల్ల సుధర్మ రెడ్డి . మెట్టు కొండల్ రెడ్డి. సంజీవరెడ్డి. నాగరాజు. పాల్గొన్నారు.

# చేనేత వస్త్ర నిల్వలు ప్రభుత్వమే కొనుగోలు చేసి కార్మికులకు పని కల్పించాలి

**కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రి కి వినతి**



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**
గంజి మురళీధర్

చేనేత సహకార సంఘాలలో మాస్టర్ వీవర్స్ దగ్గర పేరుకుపోయిన వస్త్రాల నిలువలను ప్రభుత్వం కొనుగోలు చేసి కార్మికులకు పని కల్పించాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ విజ్ఞప్తి చేశారు

సోమవారం గ్రీవెన్స్ సెల్ లో జిల్లా కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రి కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గంజి మురళీధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయం తర్వాత ప్రధాన వృత్తి చేనేత తీవ్ర సంక్షోభంలో అవస్థలు పడుతుందని అన్నారు. చేనేత కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి లేదు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేనేత మిత్ర నగదును పెంచి అమలు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో సహకార వ్యవస్థ బలహీనంగా తయారైందని వెంటనే ఎన్నికలు నిర్వహించి నిధులు కేటాయించి బలోపేతం చేయాలని కోరారు. చేనేత బంధు పథకం ప్రవేశపెట్టి ప్రతి కుటుంబానికి 10 లక్షలు నగదు, రాష్ట్రంలోని అన్ని మగ్గాలకు అనుబంధ వృత్తులకు జియో టాగ్ వేసి సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని కోరారు. చేనేత ముడి సరుకులు, రంగులు, రసాయనాలు ,నూలు ధరలపై కేంద్రం వేసిన జిఎస్టిని తగ్గించడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. నేతన్న భీమా పై వయోపరిమితిని సడలించి అందరికీ వర్తింప చేయాలని, ప్రతి చేనేత కార్మికుడికి ఈఎస్ఐ ,హెల్త్ బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. చేనేత సహకార సంఘాల కార్మికుల రుణాలు మాఫీ చేసి 80 శాతం రాయితీతో రుణాలు ఇవ్వాలని, ప్రతి చేనేత కార్మికుడికి ఇంటి స్థలం ఇచ్చి వర్క్ షెడ్డు నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించాలని, ప్రభుత్వ సిబ్బంది యూనిఫారాలకు కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ పథకాలలో చేనేత వస్త్రాలను పంపిణీ చేసి చేనేత కార్మికులను ఆదుకోవాలని కోరారు, మగ్గం నేసే పతి కార్మికుడికి త్రిఫ్ట ఫండ్ పథకం, చేనేత మిత్ర అమలు చేయాలని పెండింగ్ లో ఉన్న 6నెలల త్రిఫ్ట పండు చేనేత మిత్ర,చేనేత భీమా డబ్బులు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. చేనేత వృత్తిరక్షణ, వృత్తిదారుల సంక్షేమం కోసం బడ్జెట్లో 1200 కోట్ల రూపాయలు కేటాయించాలని జిల్లా కలెక్టర్ ద్వారా వారు ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు

ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కందగట్ల గణేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం శివయ్య, ఉపాధ్యక్షులు చెరుకు సైదులు, మిర్యాల అశోక్, పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి గంజి నాగరాజు, చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు కర్నాటి శ్రీరంగం ,గడ్డం దశరథ, ఏల శ్రీనివాస్, వృత్తి సంఘాల నాయకులు కొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

గంజి మురళీధర్లి
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
తెలంగాణ చేనేత కార్మిక సంఘం
9490098309

# పోలవరం అసెంబ్లీ వై.సి.పి ఇంఛార్జ్ తెల్లం రాజ్యలక్ష్మి విజయం లాంఛనమేనా?







- నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచారంలో దూసుకుపోతున్న తెల్లం రాజ్యలక్ష్మి.
- ఏ గ్రామానికి వెళ్లినా తమ కుటుంబంలోని కూతురుగా,అక్కగా,చెల్లిగా,తల్లిగా అక్కున చేర్చుకుంటున్న నియోజకవర్గ ప్రజలు.
- తెల్లం రాజ్యలక్ష్మిని కుటుంబ సభ్యురాలిగా భావించి ప్రజల నీరాజనాలు.
- తెల్లం రాజ్యలక్ష్మికి ప్రజలలో ఉన్న మద్దతు చూసి పోటీచేయడానికి వెనకడుగు వేస్తున్న ప్రత్యర్థులు.

**జీలుగుమిల్లి, సి కె న్యూస్ :**రానున్న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పోలవరం వై.సి.పి నియోజకవర్గ ఇంఛార్జ్ తెల్లం రాజ్యలక్ష్మి విజయం లాంఛనమే అన్నట్టుగా చర్చ నడుస్తుంది నియోజకవర్గంలోని ఏడు మండలాల ప్రజలలో. నియోజకవర్గ ఇంఛార్జ్ గా వై.సి.పి అధిష్టానం తెల్లం రాజ్యలక్ష్మి పేరు ప్రకటించినప్పటినుంచి ఆమె నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన ముఖ్యనాయకులను,కార్యకర్తలను కలుస్తూ ఒక్కో రోజు ఒక్కో మండలంలో పర్యటిస్తూ అందరినీ కలుపుకుని వెళుతుందని నియోజకవర్గ వై.సి.పి క్యాడర్ ఉత్సాహంగా ఉంది.నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసి నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేసిన తెల్లం బాలరాజు సతీమణిగా బాలరాజు ఒక అడుగు ముందుకువేస్తే రాజ్యలక్ష్మి రెండు అడుగులు ముందుకువేసి క్యాడర్ అందరినీ కలుపుకుని ముందుకు దూసుకుపోతున్నారని నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తంచేస్తున్నారు.ఎక్కడ ఏ కార్యక్రమంలో పాల్గొన్నా మాకుటుంబంలోని ఒక కూతురుగా,అక్కగా,చెల్లిగా,అమ్మగా భావించి అక్కున చేర్చుకుంటున్నారు ప్రజలు.తెల్లం రాజ్యలక్ష్మి కూడా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన కుటుంబం నుండి వచ్చినా ఎటువంటి భేషజానికి పోకుండా ఇంటింటికి వెళ్లి అందరినీ పలకరిస్తున్నారు.అసలు తాను ఎందుకు రాజకీయాలలోకి రావాల్సివచ్చిందో,జగనన్న తనని నియోజకవర్గ ఇంఛార్జ్ గా నియమించినందుకు తాను ఎలా ముఖ్యమంత్రి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానో స్పష్టంగా వివరిస్తూ ప్రజలకు తనపై నమ్మకాన్ని కలిగేలా ముందుకు దూసుకుపోతున్నారు.నియోజకవర్గంలో పర్యటించేటప్పుడు ఆయా మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలకు తన కార్యాలయం నుండి మొబైల్ ద్వారా నేరుగా సమాచారం ఇచ్చి వివిధ కారణాల ద్వారా ఇన్ యాక్టీవ్ గా నాయకులు, కార్యకర్తలను పార్టీ కార్యక్రమాలలో పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నారు రాజ్యలక్ష్మి.ముఖ్యంగా మహిళలల్లో రాజ్యలక్ష్మికి విశేష స్పదన లభిస్తుంది,ఎక్కడికి వెళ్లినా ఆమెతో సెల్ఫీలు,ఫోటోలు దిగడానికి మహిళలు ఎగబడుతున్నారు.గత నాలుగున్నరేళ్లుగా సీ.ఎం జగనన్న రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అమలుచేసిన సంక్షేమ పథకాల గురించి గణాంకాలతో సహా తన వాగ్దాటితో సభలలో ప్రసంగిస్తూ నియోజకవర్గ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకుంటున్నారు. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మహిళలకు ఎంత ప్రాధాన్యం ఇస్తున్నారు అనేది స్పష్టంగా తెలియచేస్తూ ఆయన సహకారంతోనే తాను నియోజకవర్గ ఇంఛార్జ్ స్థాయిలో ఉన్నానని గుర్తుచేస్తున్నారు.ఈ విధంగా అన్ని విధాలుగా నియోజకవర్గంలో ప్రచారంలో దూసుకుపోతున్న తెల్లం రాజ్యలక్ష్మి కి వస్తున్న ఆదరణను చూస్తుంటే ఆమె విజయం లాంఛనమేనని, ఎన్నికల అనంతరం 'తెల్లం రాజ్యలక్ష్మి అనే నేను' అని పోలవరం ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయడం ఖాయం అని ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

**ప్రత్యర్థి పార్టీల నుండి అభ్యర్థుల వెనకడుగు:**

ఒకవైపు పోలవరం వై.సి.పి ఇంఛార్జ్ గా నియమించబడిన తెల్లం రాజ్యలక్ష్మి ప్రచారంలో దూసుకుపోతుంటే ప్రత్యర్థి పార్టీల నుండి ఏపార్టీ అభ్యర్థి పోటీ చేస్తారో? ఎవరు పోటీ చేస్తారో? ఇంకా ప్రకటించకపోవడంతో ఆయా పార్టీల నేతల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.పోలవరం నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పోటీ చేస్తారని కొంతకాలంగా ప్రచారం చేసుకుంటూ వచ్చిన ఆపార్టీ నాయకులు ఇప్పుడు ప్రత్యేక సమావేశాలు పెట్టుకుని ఒకరిని ఒకరు నిందించుకుంటున్నారు. ఒక వర్గం బోరగం శ్రీనివాస్ కే టికెట్ అని,మరో వర్గం మాజీ ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్ కే టికెట్ అని ఇంకొకరు మరో అభ్యర్థి మొడియం సూర్యచంద్రరావు కే టి.డి.పి టికెట్ అంటూ ప్రచారం చేసుకుంటూ వచ్చారు.తీరా పోలవరం అసెంబ్లీ టికెట్ పొత్తులో భాగంగా జనసేనకు కేటాయిస్తున్నారనే వార్తలు రావడంతో ఒక్కసారిగా అసంతృప్తికి లోనయ్యి ఎవరికి వారే ప్రత్యేక సమావేశాలు ఏర్పాటుచేసుకుని భవిష్యత్ కార్యాచరణపై చర్చించుకుంటున్న పరిస్థితి.ఈ రెండు పార్టీల పరిస్తితి ఇలా ఉంటే రెండురోజుల క్రితం ఢిల్లీలో బి.జె.పి అధినాయకత్వంతో సంప్రదింపులు జరిపిన టిడిపి అధినేత చంద్రబాబు,జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ లు రాష్ట్రంలో బి.జె.పి,టిడిపి,జనసేన పొత్తుపై అధికారికంగా ఉమ్మడి ప్రకటన చేయడంతో ప్రతిష్టాత్మక పోలవరం జాతీయ ప్రాజెక్టు కలిగిన పోలవరం నియోజకవర్గ అసెంబ్లీ సీటును పొత్తులో భాగంగా బి.జె.పి కి కేటాయించారా?అన్న వార్త ఇప్పుడు ప్రచారంలో ఉండడంతో ఒకవేళ పొత్తులో భాగంగా పోలవరం బి.జె.పి కి కేటాయిస్తే టి.డి.పి,జనసేన పార్టీల క్యాడర్ పొత్తుధర్మం పాటించి బి.జె.పి అభ్యర్థి విజయానికి కలిసి వస్తాయా? అని ఆయా పార్టీల క్యాడర్ లో వినిపిస్తున్న సందేహాత్మక ప్రశ్న.పొత్తులో ఎవరికీ ఇచ్చినా కలిసి పనిచేస్తామని ఎవరికీ వారు బయటకు చెప్తున్నా టికెట్ ప్రకటించిన తరువాత మాత్రం టికెట్ రాని అభ్యర్థులు మరియు వారి అనుచరులు మాత్రం ఏమాత్రం సహకరించరనేది స్పష్టంగా సంకేతాలు ఇస్తున్నారు. ఇవన్నీ చూస్తుంటే టికెట్ రాని వారంతా అవసరమైతే లోపాయికారంగా ప్రత్యర్థి అభ్యర్థికే సహకరించడం పక్కా? అని ఆయా పార్టీ నేతలు గుసగుసలాడుకుంటున్నారు.

ఏది ఏమైనా ప్రస్తుత పోలవరం నియోజకవర్గంలో ఉన్న అన్ని పార్టీల పరిస్థితులు గమనిస్తుంటే రాబోయే ఎన్నికల్లో అధికార వై.సి.పి అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి విజయం నల్లేరుపై నడకేనని స్పష్టం అవుతుంది.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నియోజకవర్గ ఇన్చార్జ్ తెల్లం రాజ్యలక్ష్మి.







**పోలవరం సి కె న్యూస్ :** పోలవరం మండలం,పట్టిసీమ లో శివరాత్రి ఉత్సవాలు ఏర్పాట్లు చేస్తుండగా ప్రమాదవశాతు పెంటపాటి హర్ష కుమార్ అనే వ్యక్తి మరణించడం జరిగింది, విషయం తెలుసుకున్న వైసిపి ఇంచార్జ్ తెల్లం రాజలక్ష్మి పాత పట్టిసీమ ఇంటి వద్దకు వెళ్లి తండ్రి శ్రీనివాస్ ను పరామర్శించి (టి బి ఆర్ )ఫౌండేషన్ తరుపున 5౹౦౦౦/-ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పి ప్రభుత్వం తరపున పార్టీ తరపున ఆదుకుంటామని మీకు అండగా మేము ఉన్నామని అధర్య పడొద్దని, ప్రభుత్వం తరుపున రావలసినవి అన్ని అధికారులతో మాట్లాడి తొందరగా వచ్చే విధంగా చేస్తాని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# మహిళ విజేతలుకు బహుమతి ప్రధానం







**సీతానగరం సి కె న్యూస్ :**సీతానగరం మండలం లో ముగ్గుళ్ళ గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు అన్ని రంగాల్లో తమ ప్రతిభను కనబరుస్తూ విజయం సాధించే దిశగా ఎదగాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు గుర్రాల జ్యోత్స్న అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కరించుకుని ముగ్గుళ్ల గ్రామ సచివాలయం భవనంలో సింజెంటా ప్రైవేట్ లిమిటెడ్ మరియు మహిళా మార్గదర్శి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో క్రీడల్లో ఎంపిక అయినవారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ జీవితంలో అన్ని రంగాల్లో మహిళలు సాధించిన విజయాల్ని గుర్తు చేశారు. ఆర్థికపరంగా ,రాజకీయపరంగా, సామాజికపరంగా ఇంకా ఎన్నో రంగాల్లో మహిళలు భాగస్వాములు కావాలని వారి హక్కుల గురించి అవగాహన కల్పించారు. ఆడపిల్లలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ తమ సత్తా నిరూపించి నీవేంటో ప్రపంచానికి తెలియజేస్తూ తోటి మహిళల్లో వెలుగులు నింపుతూ భవిష్యత్ తరాలకు ఆదర్శయంగా ఉండాలని సూచించారు. మహిళల్లో చైతన్యం నింపేందుకు కృషి చేసిన సింజెంటా ప్రైవేట్ లిమిటెడ్ మరియు మహిళా మార్గదర్శి స్వచ్ఛంద సేవా సంస్థ లకు అభినందనలు తెలియజేశారు.సింజెంటా ప్రైవేట్ లిమిటెడ్ జోనల్ ప్రొడక్షన్ మేనేజర్ ఆర్.పి నాయుడు మాట్లాడుతూ మా కంపెనీ లాభాలను ఆశించడమే కాకుండా కంపెనీలో పని చేసే ప్రతి రైతును, కార్మికులను గుర్తుపెట్టుకుంటుందని ప్రతి ఒక్కరు ఉన్నంత స్థాయికి చేరేవరకు కంపెనీ అన్ని విధాల ఆదుకుంటుందని అన్నారు. అంతేకాకుండా మహిళా మార్గదర్శి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రైతులకు పనిచేసేటప్పుడు, ఆర్థికపరంగా రైతును ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సింజెంటా కంపెనీ ఆర్గనైజర్ ఎమ్.సత్తిబాబు, ఎమ్. శీను వాసు,మహిళా మార్గదర్శి సంస్థ సిబ్బంది కోఆర్డినేటర్ మీనా, రమ్య కృష్ణ, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర శ్రేయస్సు కోసమే ఎన్డీయే కూటమిలో చంద్రన్న

- జగన్ పాలనతో నష్టపోయిన రాష్ట్రాన్ని కాపాడాలంటే కేంద్ర సహకారం తప్పనిసరి
- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు డా. కొండారెడ్డి నరహరి వరప్రసాద్



**అమరావతి సి కె న్యూస్ :**రాష్ట్రంలో జగన్ రెడ్డి అండ్ కో అవినీతి, అక్రమాలు పరాకాష్టకు చేరుకున్నాయని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు డా. కొండారెడ్డి నరహరి వరప్రసాద్ వైకాపా ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఆలీబాబా 40 దొంగల మాదిరి వైకాపా గజదొంగలు తమ దోపిడీ కోసం రాష్ట్ర గిరిజనులను సైతం వదలిపెట్టడం లేదన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో మైనింగ్ పేరుతో లక్ష కోట్లపైనే దోచుకున్న జగన్ రెడ్డి అండ్ కో.. అది చాలదన్నట్లు హైడ్రో పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుల పేరుతో దాదాపు 10 లక్షల ఎకరాల గిరిజనుల ఏజెన్సీ భూములపై కన్నేశారన్నారు. రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసి ప్రజలను కోలుకోలేని దెబ్బతీయడమే కాకుండా గిరిజనులను సైతం ఆ అప్పుల ఊబిలో ముంచిన ఘనత జగన్ రెడ్డికే దక్కుతుందన్నారు. '1953లో రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి జగన్ రెడ్డి అధికారం చేపట్టే నాటి వరకు ఉన్న ముఖ్యమంత్రులు అందరూ కలిసి ఎంత అప్పు చేసారో.. ఈ ఐదేళ్ల కాలంలో జగన్ రెడ్డి ఒక్కడే అంత అప్పు చేశాడు. పండు ముసలి నుంచి పుట్టబోయే బిడ్డలను సైతం అప్పులు ఊబిలో ముంచిన ఘనత జగన్ రెడ్డికే దక్కుతుంది. రాష్ట్రంలో 35 లక్షల మంది గిరిజనులు ఉన్నారు. వైసీపీ ప్రభుత్వం నేటికి రూ.13 లక్షల కోట్లు అప్పు చేసి సగటున ఒక్కో గిరిజనుడిపై రూ.2.20 లక్షల అప్పు మోపింది. రాష్ట్ర ప్రజానీకంతో పాటుగా గిరిజనులను సైతం అప్పుల ఊబిలోకి నెట్టిన జగన్ రెడ్డి వేషాలను ఈ రాష్ట్ర గిరిజన ప్రజానీకం గమనిస్తోందన్నారు.

గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కంపెనీలను రాష్ట్రానికి తీసుకొచ్చి యువతకు ఉద్యోగ-ఉపాధి అవకాశాలు కల్పించి తద్వారా ప్రజల ఆదాయాలను పెంచితే..జగన్ రెడ్డి ప్రజల జేబులకు కన్నం వేసి ఆ ఆదాయాలను దోచుకుంటున్నాడు. చంద్రబాబు నాయుడు సంపద సృష్టించి సంక్షేమ ఫలాలను ప్రజలకు అందిస్తే.. జగన్ రెడ్డి ఆ సంక్షేమ ఫలాలను ప్రజలకు అందకుండా దాదాపు 120 సంక్షేమ పథకాలను రద్దు చేశాడు. చంద్రబాబు నాయుడు అభివృద్ధి మంత్రంతో అంతర్జాతీయ పెట్టుబడిదారులను రాష్ట్రానికి ఆకర్షించి పారిశ్రామిక అభివృద్ధి చేస్తే..జగన్ రెడ్డి ఆ పారిశ్రామికవేత్తలను రాష్ట్రం నుంచి తరిమికొడుతున్నాడు. జగన్ రెడ్డి తన మోసపూరిత హామీలతో గద్దెనెక్కి విచ్చలవిడిగా అప్పులు చేస్తూ వడ్డీ భారాలను ప్రజలపై మోపుతున్నారు. అధిక ధరలు, అధిక పన్నులతో పేదవాడి నడ్డి విరిచే విధంగా దుర్మార్గ పాలన కొనసాగిస్తున్నాడు. నిత్యావసరాల ధరలు పెరిగి గిరిజన ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడేందుకు జగన్ రెడ్డి అవలంబిస్తున్న అప్పుల విధానమే ప్రధాన కారణమన్నారు.

జగన్ రెడ్డి అండ్ కో కు సమయం దగ్గర పడిందని, చంద్రబాబు నాయుడు తిరిగి సి.ఎం సీట్లో కూర్చోబోతున్నారని, వైకాపా వారి లెక్కలు సరిచేసి కుర్చీలను మడత పెట్టే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు. తెలుగుదేశం - జనసేనా - బీజేపీ కూటమిని అఖండ మెజారిటీతో గెల్పించుకునేందుకు 175 నియోజకవర్గాల్లోని 35 లక్షల మంది గిరిజనులు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్ర శ్రేయస్సు కాంక్షించి చంద్రబాబు నాయుడు ఎన్డీయే కూటమిలోకి చేరడం శుభపరిణామమని.. జగన్ రెడ్డి పాలనలో అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్ర ప్రజలను కాపాడాలంటే కేంద్ర సహకారం అత్యవసరమని చంద్రబాబు నాయుడు గుర్తించారన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి అఖండ మెజారిటీతో రాష్ట్రంలోని 7 ఎస్టీ రిజర్వుడు స్థానాలతో పాటు 175 స్థానాల్లో విజయదుందిభి మోగించబోతోందని నొక్కి వక్కాణించారు.



నేహా మాలిక్ క్రీమ్ టాప్ మరియు డెనిమ్ ఎలిగాన్స్

# సోనమ్ కపూర్ ఇన్నర్ సొగసు



ఈరోజుల్లో జాన్వీ కపూర్.. ఖుషీ కపూర్.. సనయ కపూర్ అంటూ కపూర్ ఫ్యామిలీ నుంచి వచ్చిన వారసురాళ్ల ఫ్యాషన్ అండ్ స్టైల్ స్టేట్‌మెంట్ గురించి ఎక్కువగా ముచ్చటించుకుంటున్నాం కానీ, వీళ్లందరి కంటే ముందే ఫ్యాషనిస్టాగా ఓ వెలుగు వెలిగిన కపూర్ గాళ్ ఎవరు? అంటే సోనమ్ కపూర్ పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. పైన చెప్పుకున్న వాళ్లందరికీ ఆమె అక్క! అనీల్ కపూర్ గారాల పట్టీ అయిన సోనమ్ తొలి నుంచి ఫ్యాషన్ ప్రపంచంలో తనను తాను నిరూపించుకున్న మేటి ప్రతిభావని.

సోనమ్ కపూర్ బాలీవుడ్ అరంగేట్రం నుండి ఫ్యాషన్ పరిశ్రమలో ప్రముఖ వ్యక్తి. పెళ్లి తర్వాత సినిమాల్లో నటించడం తగ్గించింది. ఇటీవల పూర్తిగా నటనకు దూరమైంది. పెద్ద స్క్రీన్ నుండి నిష్క్రమించినప్పటికీ ఇండస్ట్రీలో పాన్ వరల్డ్ లో రెడ్ కార్పెట్ ఈవెంట్లలో సోనమ్ సందడి చేస్తోంది. సోనమ్ అద్భుతమైన దుస్తుల ఎంపిక ఫ్యాషన్ సెన్స్ కారణంగా తనను ఆరాధించే అభిమానులు భారీగా పెరిగారు.ప్రపంచంలోని ప్రధాన ఈవెంట్‌లలో రెడ్ కార్పెట్ ఈవెంట్లలో సోనమ్ మెరుపులు మెరిపిస్తోంది. ప్యారిస్.. లండన్.. యూరోప్ దేశాల్లో సోనమ్ భారీ ఈవెంట్లలో పాల్గొని ఫ్యాషనిస్టాగా నిరూపించింది. కేన్స్ వంటి చోట్ల సోనమ్ ఫ్యాషన్ సెన్స్ గురించి బోలెడంత చర్చ సాగింది. ఇంట్లో పండుగ డ్రెస్సింగ్ అయినా.. ఈవెంట్లో స్పెషల్ డ్రెస్ అయినా.. తన అద్భుతమైన వార్డ్‌రోబ్ ఎంపికలతో ప్రతిసారీ సోనమ్ విస్మయపరుస్తుంది. ఇప్పుడు అహూజా ఆభరణాల ఈవెంట్‌లో సోనమ్ కపూర్ మెరుపులు మెరిపించిన ఫోటోలు అంతర్జాలంలో వైరల్ గా మారాయి. అద్భుతమైన నల్లటి ట్యూబ్ టాప్ .. ఫ్లూయింగ్ స్కర్ట్ ధరించిన సోనమ్ కపూర్ జ్యువెలరీ ఈవెంట్‌లో చక్కటి సొగసుతో మెరిసిపోయింది. ప్లీటెడ్ స్కర్ట్ తన అందాన్ని పదింతలు పెంచింది. నటి కం స్టైల్ ఐకాన్ అయిన సోనమ్ కపూర్ తన డిజైనర్ లుక్ తో ఆర్టిసన్స్ జ్యువెలరీ డిజైన్ అవార్డ్స్‌లో షో స్టాపర్ గా నిలిచింది. ఈ లుక్ లో సోనమ్ అద్భుతమైన ఆభరణాలు అందరి దృష్టిని దోచుకున్నాయి. మెరిసే డైమండ్ చోకర్ .. దానికి సరిగ్గా సరితూగే చెవిపోగులతో సోనమ్ చక్కగా కనిపించింది. ప్రతి ఆభరణం సోనమ్‌కి ఉన్న అత్యద్భుతమైన అభిరుచిని ఎలివేట్ చేస్తున్నాయి. ఆభరణ ఉపకరణాలపైనా సోనమ్ మక్కువను ఈ షో ప్రదర్శించింది. చిక్ బ్లాక్ స్వెడ్ బూట్‌లను ధరించి ఆధునికతను తెచ్చింది. సోనమ్ తదుపరి వీరే ది వెడ్డింగ్ సీక్వెల్ లో కనిపించే అవకాశం ఉంది.



శ్రుతి హాసన్ యొక్క బోల్డ్ ఫ్యాషన్ స్టేట్మెంట్ తలలు తిప్పింది

# సీక్వెల్ కి పదింతలు బడ్జెట్ ఫిక్స్..!



ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన హనుమాన్ సినిమా వరల్డ్ వైడ్ గా ప్రభంజనం సృష్టించింది. నిరంజన్ రెడ్డి నిర్మించిన హనుమాన్ సినిమా పాతిక కోట్ల బడ్జెట్ తో తెరకెకెక్కింది. 30 కోట్ల ప్రీ రిలీజ్ బిజినెస్ తో రిలీజైన ఈ సినిమా వరల్డ్ వైడ్ గా 300 కోట్ల దాకా వసూళ్లను రాబట్టింది. సంక్రాంతి బరిలో దిగిన ఈ సినిమా ఈ రేంజ్ వసూళ్లను రాబడుతుందని ఊహించలేదు. 30 కోట్లకు 300 కోట్లు వసూళ్లను రాబట్టిన ఈ సినిమా చివర్లో జై హనుమాన్ అంటూ సీక్వెల్ ట్విస్ట్ ఇచ్చారు.

ఈ సీక్వెల్ సినిమాపై భారీ క్రేజ్ ఏర్పడిన విషయం తెలిసిందే. హనుమాన్ బ్లాక్ బస్టర్ హిట్ అవ్వడంతో సినిమా సీక్వెల్ పై బడ్జెట్ విషయంలో కూడా ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్లాన్ చేస్తున్నారట. పాతిక కోట్ల బడ్జెట్ తోనే హనుమాన్ సినిమాను అంత మంచి అవుట్ పుట్ తీసుకొచ్చిన ప్రశాంత్ వర్మ జై హానుమాన్ సినిమా కోసం 200 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కించాలని ప్లాన్ చేస్తున్నారు. తక్కువ బడ్జెట్ తోనే ఇంత మంచి అవుట్ పుట్ ఇచ్చిన ప్రశాంత్ వర్మ జై హనుమాన్ కోసం పదింతలు బడ్జెట్ తో భారీ రేంజ్ లో చేస్తున్నారట. అదే జరిగితే జై హనుమాన్ మూవీ ఈసారి ఆడియన్స్ ఎంత అంచనాలు పెట్టుకుంటారో దానికి మించి ఉంటుందని చెప్పొచ్చు. ప్రశాంత్ వర్మ 2025 లోనే జై హనుమాన్ రిలీజ్ అని ప్రకటించినా సినిమా కోసం కాస్త టైం తీసుకోవాలని అనుకుంటున్నాడట. ప్రశాంత్ వర్మ హనుమాన్ తో పాటుగా అధీరా, మహాకాళి సినిమాలు మొదలు పెట్టాడు. ఈ రెండు సినిమాలు పూర్తి చేశాకే జై హనుమాన్ సినిమాను సెట్స్ మీదకు తీసుకెళ్లాలని చూస్తున్నాడు. హనుమాన్ చూసిన ప్రతి ఒక్క ఆడియన్ జై హనుమాన్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాడు. జై హనుమాన్ ఆశించిన రేంజ్ లో ఉంటే మాత్రం అది కూడా ప్రభంజనాలు సృష్టించడం ఖాయమని చెప్పొచ్చు. జై హనుమాన్ సినిమాలో హనుమాన్ గా ఎవరు చేస్తారన్నది ఇంట్రెస్టింగ్ గా మారింది. రోజుకొక కొత్త పేరు వినిపిస్తుండగా ప్రశాంత్ వర్మ మైండ్ లో అసలు హనుమాన్ ఎవరున్నారో తెలియాల్సి ఉంది. జై హనుమాన్ బడ్జెట్ పరంగానే కాదు కాస్టింగ్ పరంగా కూడా భారీగా ఉంటుందని తెలుస్తుంది.